




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 12 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 137 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 12 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 137 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

### ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా



# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం

### మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

**హైదరాబాద్,ఆగస్ట్11:**
సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.
ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని,





# కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

### మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

### స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

### మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి



**కరీంనగర్,ఆగస్టు11:**
మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు.

# సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

### షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు

### కలసి చర్చించుకోవాలని కార్మికు సంఘాలకు మంత్రి సూచన

హైదరాబాద్,ఆగస్ట్11:
తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టువిడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ- ఏర్పాటు- చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు.



# లోక్‌సభ ముందకు కొత్త ఆదాయపన్ను చట్టం

### ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,ఆగస్టు11:**
కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదాయపు పన్ను (నం.2) బిల్లు-2025ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఈ బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. అయితే.. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలెక్ట్ కమిటీకి పంపించింది. కమిటీ- ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం.. దానికి అనుగుణంగా నవీకరించి మరోసారి లోక్‌సభ



# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

### అప్రమత్తం అయిన సహాయక బృందాలు

### అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్11: హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుసింది. సాయంత్ర నల్లని మేఘావృతం ఆవరించింది నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొటటింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్‌ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్‌లో భారీ వర్షం పడుతుంది. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్‌లో మోస్తారు వర్షం కురిసినట్లు- సమాచారం. వర్షాలతో ఎక్కడికక్కడ మెట్రో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు
అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ప్రజలు బయటకు రావద్దని మరోమారు హెచ్చరికలు చేశారు. వచ్చే నాలుగైదు రోజులు భారీ అతి భారీ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న క్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు హైదరాబాద్ అధికారులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ.అక్కడక్కడ



# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా.

నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

సినీ కార్మికుల వేతనాలు పెంచాలని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు.

# ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృథా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృథా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్థతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే

చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్న రాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# పార్లమెంట్‌లో అదే రభస

## బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు
## ఉభయ సభలు వాయిదా
## అనుమానాల నివృత్తిపై భేటీకి ఇసి సమ్మతి

న్యూఢిల్లీ,ఆగస్ట్11: ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మ-క్కై-÷-కందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు.

అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి

ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.

# కృష్ణా పరివాహకంలో భారీ వర్షాలు

### జలకళ సంతరించుకున్న ప్రాజెక్టులు

హైదరాబాద్,ఆగస్ట్11: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా పరీవాహక ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ఇన్‌ఫ్లో 1,99,714 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఎ÷-లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.20 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలకు గానూ..

ప్రస్తుతం 194.30 టీఎంసీల నీరు ఉంది. మరోవైపు నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు వరద ప్రభావం పెరిగింది. దీంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్‌కు 65,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 1,10,483 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి మట్టాలు 590 అడుగులుగా ఉన్నాయి. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అంతే స్థాయిలో నీరు నిల్వ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. వరద చేరుకోవడంతో పలు ప్రాజెక్టుల గేట్లు- తెరిచారు. నాగార్జునసాగర్, హిమాయత్ సాగర్, శ్రీరాంసాగర్, మూసీ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, తుంగభద్ర డ్యామ్, శ్రీశైలం జలాశయాల్లో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ జలాశయాల దగ్గర ప్రస్తుత నీటి పరిస్థితి ఇలా ఉంది. హిమాయత్ సాగర్‌కు వరద నీరు మళ్లీ పెరిగింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు హిమాయత్ సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరిగింది. వరద నీరు పెరగడంతో రెండో గేట్‌ను మూడు ఫీట్ల మేర ఎత్తారు. ఇప్పటి వరకు ఒక్క గేటు- మాత్రమే అధికారులు తెరిచి నీటిని విడుదల చేశారు. హుస్సేన్ సాగర్ డేంజర్ బెల్స్ మోగిస్తుండటంతో ప్రమాదకరస్థాయిలో హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద నీరు చేరుకుంది. హుస్సేన్ సాగర్ నీటి మట్టం ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటింది. ఎగువ ప్రాంతాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద పోటెత్తుతోంది. బంజారాహిల్స్, బుల్కాపూర్, పికెట్, కూకట్‌పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వరద వస్తోంది. తూముల ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి నీటిని అధికారులు మూసీలోకి వదులుతున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీవహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. తిరిగి క్ష సర్వీస్ రోడ్డును అధికారులు మూసివేశారు. వరద ప్రవాహంతో రాజేంద్రనగర్, హిమాయత్ సాగర్ వైపు రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మూసీ పరీవాహక ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళద్దని సూచించింది. ఇప్పటికే జిహెచ్ఎంసి హైడ్రా మాన్సూన్ డిఆర్ఎఫ్, పోలీస్, ట్రాఫిక్ కి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. ముప్పు ప్రాంతాలు, లోతట్టు- ప్రాంతాలు, మూసి పరవాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. రానున్న నాలుగైదు రోజులపాటు- హైదరాబాద్ తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... దీంతో 13వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 13, 14 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 14వ తేదీ ఒకటి రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఇదిలా ఉండగా.. ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగతా అన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఈ క్రమంలో మంగళవారం 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 13, 14 తేదీల్లో హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

## లోక్‌సభ ముందకు కొత్త ఆదాయపన్ను చట్టం

ముందుకు తీసుకొచ్చింది. అదేవిధంగా టాక్సేషన్ చట్టాల (సవరణ) బిల్లునూ ప్రవేశపెట్టింది. సెలెక్ట్ కమిటీ- సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు- కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు కొత్త బిల్లును రూపొందించారు.

# బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

గాంధీనగర్,ఆగస్ట్11: బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు- బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు.

పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు- పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటు-ందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది.


అయితే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# జమ్మికుంట ఎక్సైజ్ సీఐ పై శాఖ పర్యమైన చర్యలు తీసుకోవాలి

### పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ .

**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 11/అక్షరం న్యూస్:-**

జమ్మికుంట ఎక్సైజ్ సీఐ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్. ( ప్రజా పంథా) పి డి ఎస్ యు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగడి కుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ కమిషన్లు ఫుల్ చర్యలు నిల్ అనే విధంగా జమ్మికుంట ఎక్సైజ్ సీఐ వ్యవహరిస్తున్నారని, జమ్మికుంట, ఇల్లందకుంట , వీణవంక మండలాలలో ఉన్న వైన్ షాప్ లో నుండి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాప్ ల లైసెన్స్ రద్దు చేయాలని బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని బిర్యాని సెంటర్లలో , ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో, హొటల్లో , కిరాణా షాప్ లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతు గ్రామాలలో మద్యాన్ని ఏరులై పారిస్తున్న గాని సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. బెల్ట్ షాప్ లలో మద్యం విక్రయించడం ద్వారా గ్రామాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలు విచ్చిన్నమవుతున్నాయని యువత పెడదారి పడుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం బెల్ట్ షాపులు, బిర్యానీ సెంటర్లు కిరాణా షాపులలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పిడి ఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధీరజ్, మల్లేష్ పాల్గొన్నారు.



# యూరియా కోసం క్యూ కట్టిన రైతులు



**ఆధార్ లింకుతో అవస్థ పడుతున్న వైనం**
**పండగ సరిపడడం యూరియా లేదని రైతుల ఆవేదన**

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 11 (అక్షరం న్యూస్)**

యూరియా కోసం యుద్ధమే మొదలైంది అంటున్నారు రైతులు రైతు సహకార సంఘం గోదాముల వద్ద బారులు తీరిన రైతులు యూరియా కోసం యుద్ధం ఆధార్ నమోదు తో అవస్థ పడుతున్న వైనం పంటకు సరిపడా యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన

ఓదెల మండలంలోని రైతు సహకార సంఘం గోదాం దగ్గర యూరియా కోసం రైతులు పటికాపులు కాస్తున్నారు లైన్ లో గంటల తరబడి నిలబడ్డ యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసలే వర్షాకాలం లేనందున అడప గడప నీటితో పొలాలు దున్నుకొని వెనుక ముందు నాట్లు వేసుకున్న తర్వాత మళ్లీ నీరు లేక ఎర్రబారిన పొలాలకు కాస్త కోస్తావ్ కురుస్తున్న చిరుజల్లుల వలన పొలాల కు పదనై కాస్త యూరియా చల్లి మళ్లీ వరి పొలాలను మెరుగుపరుచుకుందామని ఆలోచనతో రైతులు యూరియా కోసం వస్తే గంటల తరబడి నిలుచున్న యూరియా దొరకడం లేదని మరి గత ప్రభుత్వ వాహంలో పది సంవత్సరాల కాలంలో ఏ రోజు కూడా యూరియా కొరత లేదని ఇప్పుడు ఎందుకు ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు యూరియా దొరకపోవడానికి గల కారణాలు ఏమిటి? ప్రభుత్వం పంటలపై సరిగా అంచనా వేయలేకపోయిందా లేకపోతే వర్షాకాలం సీజన్కు సరిపడా యూరియా బస్తాలు దిగుమతి చేసుకోలేక విఫలమైందా అర్థం కావడం లేదని వానకాలం వర్షాలు లేక లేటుగా వేసుకున్న పొలాలకు యూరియా బస్తాకు 300 రూపాయల చొప్పున తెచ్చుకొని ఎకరా పొలానికి వేస్తే సరిపోయేది యూరియా దొరకకపోవడంతో 12 1300 వందలు పెట్టి 20-20 28 తీసుకొని చల్లడం జరుగుత ఉందని దీనివలన రైతులకు అనేక నష్టం ఒక్కొక్క బస్తాకు ?1000 నష్టం జరుగుతా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని ప్రజా ప్రభుత్వం అని రైతు ప్రభుత్వం అని చెప్పుకునే నాయకులు సరైన సమయంలో యూరియాను ఎందుకు దిగుమతి చేసుకోలేకపోతున్నారు ! రోజు ప్రజల కోసం రైతుల కోసం అని చెప్పుకునే వాళ్ళు రైతుల గోస కనబడటం లేదా అని నిలదీస్తున్నారు ఇప్పుడైనా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని యూరియా అందించి రైతులను కాపాడాలని రైతు పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు

**యూరియా పై మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ను వివరణ**



ఫ్యాక్స్ సెంటర్ గోదాంలో యూరియాను తనిఖీ చేయడం జరిగిందనివానకాలం సీజన్లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉన్నదని రైతులకు సరిపడా యూరియా ఉన్నదని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎవరైనా యూరియా దొరకడం లేదని పుకార్లు పుట్టిస్తే ఎవరు నమ్మవద్దని అన్నారు మన మండలంలోని ప్యాక్స్ సొసైటీ సొసైటీలో 1000 బస్తాల యూరియా ఉందని అది రైతులు గమనించాలని మరియు అదే విధంగా మండలంలో డిసిఎంఎస్ కేంద్రాల్లో కూడా యూరియా ఉన్నదని అన్నారు మరియు మూడు నాలుగు రోజుల్లో ప్రతి ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులకు యూరియా.సోమవారం రామాంజనేయ ఫర్టిలైజర్ కు. 363 బస్తాలు మరియు సాయి గణేష్ ఊపరపల్లె గ్రామానికి 225 బస్తాలు మరియు డీసీఎంఎస్ ఓదెల చెరువు కట్ట దగ్గర 330 బస్తాలు వచ్చాయని మరి నేడు అంటే మంగళవారం పోత్కపల్లి పాక్స్ సెంటర్కు 44 బస్తాలు మరియు శ్రీనివాస్ ట్రేడింగ్ కు 110 బస్తాలు వస్తున్నాయని తెలిపారు రైతులు ఎలాంటి ఆందోళన చెందాలని అన్నారు రైతులు రైతులు పంటకు తగినంతనే యూరియాను తీసుకువెళ్లాలని యూరియా దొరకడం లేదని పుకార్లతో చాలామంది అధికంగా యూరియా తీసుకుంటున్నారని దానివల్లనే ఇలాంటి సమస్యలు ఏర్పడడం జరిగిందని అన్నారు అదేవిధంగా మండలంలో ఉన్న ప్రైవేట్ షాపు యజమానులు యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని షాప్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ /ఆగస్టు 11 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే కాంతారావు తెలిపారు. సోమవారం రోజున మద్నూర్ కేంద్రంలోని గురు ఫంక్షన్ హాల్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం లో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రేషన్ పంపిణి కార్డులు ఎమ్మెల్యే కాంతారావు చేతుల ద్వారా మంజూరైనా వారికి ఇవ్వడం జరిగింది. రేషన్ కార్డు స్లిప్పులు అందుకున్న ఆయా గ్రామాల కుటుంబ సభ్యులు ప్రజా పాలన ప్రభుత్వం విధి విధానాలను వారు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను అభినందించింది హర్షం వ్యక్తం చేశారు. నూతన రేషన్ కార్డులు అందుకున్న కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం పర్చారు. గత 10 ఏళ్ళ బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో పేదలకు ఒక్క రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పర్చుడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రైతుల యొక్క 2 లక్షల రూపాయలు మంజూరు కావడం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించచడం, ప్రతి పేద వాన్ని ఇల్లు ప్రకాశంగా ఏర్పడాలని ప్రతి నెల 200 కరెంటు యూనిట్లు ఫ్రీ గా ఇవ్వడం, ముఖ్యంగా రేషన్ కార్డులు లేని వారికి అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం, గ్రామ గ్రామాన నూతన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం తో గ్రామాలలో ఇండ్ల పండుగ వాతావరణం కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు లబ్ధిదారులు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.



జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు, అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేసి వారికి పెద్ద పీఠ వేయడం జరుగుతుందని తెలిపారు. నూతన రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ, రేషన్ కార్డులు మంజూరు చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గత ప్రభుత్వాలు పేద వారికి లబ్ధిచేకూర్చాకుండా వారు పాలించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండ, వారి సంక్షేమనికి అలోచించి లబ్ధిచేకూర్చే పార్టీ అనీ తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలోని మద్నూర్ మండల కేంద్రంలో నూతన విద్యాలయం మంజూరు చేసి ఇక్కడ ప్రాంత పిల్లలకు ఉచిత విద్యా లభించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులు, సదుపాయాలు కలుగే విధంగా నూతన సీసీ రోడ్డు మంజూరు చేసి వేయడం జరిగిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరి ఆశీర్వాదం తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిరిటిలతో గెలుపించే బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి వైపు పయనిద్దాం గ్రామాలను అభివృద్ధి పర్చుకుందాం అనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారి, తహసీల్దార్ ముజిబ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, యుత్ మండల అధ్యక్షుడు హన్మంత్ యాదవ్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, చౌలవార్ హన్మాండ్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, కొండా గంగాధర్, సంతోష్ మేస్త్రి, జావీద్ పటేల్, మాజీ ఎంపీటీసీ కర్రేవార్ రాములు, మండల, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రలో ఓదెల ఉద్యమకారులు

**ఓదెల /పెద్దపల్లి ఆగస్ట్ 11 (అక్షరం న్యూస్)**

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య ఆధ్వర్యంలో తలపెట్టినవరంగల్ లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వచ్చారు

ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ , రాష్ట్ర కన్వీనర్లు గుండేటి ఐలయ్య యాదవ్ గార్లు మాట్లాడుతూ

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు న్యాయం చేస్తానని తమకు రావలసిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేస్తామని ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఎవరైతే ఉద్యమకారులు ఉన్నారో వారికి పెన్షన్ ఇల్లు జాగా తదితర పథకాలు వర్తింప చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యమకారుల ఊసే లేదని మనిపడ్డారు ఉద్యమకారుల మరియు ఉద్యమంలో అసలు బాసిన అమరవీరుల పునాదుల మీద తెచ్చుకున్న తెలంగాణ చివరికి ఉద్యమకారులకే అన్యాయం చేస్తుందని దీని ఫలితం స్థానిక సంస్థలపై చూపెడతామని హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఉద్యమకారులకు డిమాండ్లను నెరవేర్చి ఉద్యమకారులకు న్యాయం చేయాలని అన్నారు

గత ఏడు సంవత్సరాలుగాతెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల రూపంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది అని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయవలసినటువంటి పరిస్థితి ఉందని తెలపడం జరిగింది.

ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు



ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు కందుల సదాశివ , బింగి రాజు , కోడూరి రాజా వీరు , పీట్ల మల్లేశం , కట్ల ప్రతాప్ , మద్దెల సంజీవ్ , బావ సంపత్ , గట్టు సమ్మయ్య , చిట్టవేణి ఎల్లయ్య , పెన్నెం చేరాలు , తొట్ల రాములు యాదవ్ , ఎడ్ల కేశవరెడ్డి , కందుల అశోక్ , గోగుల రాజిరెడ్డి , మంతిని విజయ్ కుమార్ , జాడి జంపయ్య , దేవేందర్ , బండారి సుధాకర్ , పల్లె రాజన్న , కాజీపేట సాంబయ్య , ఉయ్యాల ఓదెలు , చెర్లపల్లి సురేష్ గౌడ్ , పోచంపల్లి సంతోష్ , శేషు మల్లారెడ్డి , ముత్తారం శంకర్ , మేరా శంకరయ్య , గుజ్జుల పద్మ , లలిత ఠాగూర్ , అక్కపాక లక్ష్మి , పోలోజు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు ..

## పోయిన ఫోన్ రికవరి చేసిన బాధితులకు అప్పగించిన సుల్తానాబాద్ సుబ్బారెడ్డి

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 11(అక్షరం న్యూస్)**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న అరుణ్ కుమార్ అనే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఇమెయిల్ నెంబర్లను క్రైమ్ పోర్టల్ ద్వారా కనిపెట్టిమొబైల్స్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను రికవరీ చేసి ఫోన్ పోడ. కొట్టుకున్న బాధితున్ని పోత్కపల్లి పోలీసు స్టేషన్ పిలిపించి. మొబైల్ అప్పగించిన సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి మరియు ఎస్ ఐ ది కొండ రమేష్ ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తన మొబైల్

పోడ గొట్టుకున్న బాధితునికి అప్పగించడం జరిగింది.అట్టి మొబైల్ విలువ సుమారు రూ.20,000/-విలువ గలదని

ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు క్రైమ్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్ ను డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, తెలియజేశారు



## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 11 (అక్షరం న్యూస్)**

ఘనంగా జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కొలనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో కొలనూరు ప్రాథమిక వైద్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సంజనీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాల లో పిల్లలకు అందరికీ నూలు పురుగు నివారణ కొరకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేశారు ఈ సందర్భంగాడాక్టర్ సంజ నీస్ కుమార్ మాట్లాడుతూ కొలనురు కేంద్రం పరిధిలో గల మొత్తం ఒక సంవత్సరం మొదలుకొని 19 సంవత్సరాల విద్యార్థులకు అందించాలని విద్యార్థుల కొరకు 18 తారీకు వరకు అప్డేట్ ఉందని తెలిపారు ఈ టాబ్లెట్ల మింగించడం ద్వారా విద్యార్థులకు చురుకుదనానికి రక్తహీనత నివారణకు చాలా ఉపయోగపడుతుందని అందుకోసమే ఏ ఒక్క విద్యార్థి టాబ్లెట్ వేసుకోకుండా ఉండకూడదని తెలియజేశారు

ఈ కార్యక్రమంను డాక్టర్ సంజనీష్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు హెచ్ డి ఓ శ్రీనివాస్ , ఏఎన్ఎం శ్రీమతి కిషోర్ నిర్మల , ఆశా వర్కర్లు మనీంద్ర, సరిత, మమత, ప్రేమలత లు మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్టులను నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారి నేతృత్వంలో సోమవారం రాత్రి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూదేశంలో ప్రజాస్వామ్యం మీద గౌరవం లేకుండా కేంద్ర ప్రభుత్వం తమ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది పూర్తిగా అభ్యంతరకరమైనది. మేము మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇస్తున్నాం %-% ప్రజల హక్కుల కోసం మా పోరాటం నిలకడగా కొనసాగుతుంది."ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతల రాజేష మహంకాళి స్వామి ముస్తఫా కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**వ్యవసాయ అధికారి భాస్కర్**



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 11(అక్షరం న్యూస్**

రైతు బీమా పథకానికి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు అదేవిధంగా బీమా ఉన్న రైతులకు సవరణలు కూడా అవకాశం ఉన్నదని వ్యవసాయ మండల అధికారి భాస్కర్ తెలిపారు ఈ నేపథ్యంలో ఈ సందర్భంగా అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూఓదెల : 05-06-2025 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని రైతు వేదికలో వ్యవసాయ విస్తారణ అధికారులు రైతుల నుండి రైతు బీమా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు (14-08-1966 నుండి 14-08-2007 మధ్య జన్మించినవారు) కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, నామిని బ్యాంకు పాస్ బుక్ కూడిన దరఖాస్తు ఫారాన్ని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలి. ఓదెల మండలంలో కొత్తగా 533 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్త కాలు జారీ అయినవి. వీరు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర రైతు వేదికల్లో దరఖాస్తు చేసుకోవాలి అని సూచించారు. కొత్త వారికి ఈ నెల 13 వ తేదీ చివరి తేదీఇప్పటికే రైతులు భీమా పథకం లో నమోదు చేసుకున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవరణలు చేసుకోవాలనుకుంటే, ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాల కోసం రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల ను నిబంధనల ప్రకారమే నిర్మించుకోవాలి

**రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 11:**

ఇందిరమ్మ 'మోడల్ హౌజ్' ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని రా హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ లబ్దిదారులకు సూచించారు. మండలంలోని నిడిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇం నిర్మాణాల పురోగతిని సోమవారం ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు..ఇసుక, మొరం తదితర విషయాల్లో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా..అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎండీ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఆర్థిక భారం చూసు కోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌజ్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు చూడాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాతృ నాయక్, ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

# మా బాపు కవిత. సంపుటిని ఆవిష్కరించిన డాక్టర్. అంప శయ్య నవీన్

### అల్ప పదాలతో రాసిన కవిత చిరకాలం నిలుస్తుంది: డాక్టర్ అంపశయ్య నవీన్



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 11(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎర్రబాటి రాజగోపాలరావు రచించిన "మా బాపు కవితా ఝరి" అనే కవితా సంపుటిని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ హనుమకొండలో ఆవిష్కరించారు. గతంలో ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఎందరో ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దిన ఆయన తన జీవితకాలంలో రాసుకుని పదిలపరుచుకున్న అనేక కవితలను కుటుంబ సభ్యులు సేకరించి మరణానంతరం సుమారు 13 సంవత్సరాల తర్వాత గ్రంథం గా ప్రచురించారు. ఈ కవితా సంపుటిని ఆవిష్కరించిన అంపశయ్య నవీన్ మాట్లాడుతూ.. సరళమైన భాషలో అల్ప పదాలతో రాసిన కవిత చిరకాలం నిలుస్తుందని తెలిపారు. తండ్రి మరణానంతరం ఆయన రచనలను సేకరించి ప్రచురించడం చిరకాలం జ్ఞాపకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

కవి బిల్ల మహేందర్ కవితా సంపుటిని సమీక్షిస్తూ.. రచయిత తన కవితల ద్వారా హృదయాన్ని ఆవిష్కరింప చేసుకున్నారని తెలిపారు. సంపుటిలోని 36 కవితలలో కొన్నింటిని విశ్లేషిస్తూ.. ఆయనలో దైవభక్తి , ప్రశ్నించే తత్వంతో పాటు మానవీయ విలువలు దాగి ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన కవి, పండితులు విఆర్ విద్యార్థి మరియు కంది శంకరయ్యలు మాట్లాడుతూ.. తెలుగు, ఇంగ్లీష్ మరియు ఉర్దూలలో ఆయనకు గల పాండిత్యాన్ని కొనియాడారు. చందో బద్ధంగాను మరియు వచనంలోనూ ఆయన రాసిన కవిత్వంలో దార్శనికత మరియు సామాజికతలు దాగి ఉన్నాయని తెలిపారు.రచయిత కుమారుడు రామ్ కిషన్ రావు మాట్లాడుతూ.. చిన్నతనంలోనే తాము తల్లిని కోల్పోయినా ,అన్నీ తానై కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం ఆయన జీవితంలో సుఖాలన్నింటినీ వదులుకొని సన్యాసిలా మారి నిరంతరం శ్రమించారని, తండ్రి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఓదెల గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఎరబాటి కుటుంబానికి గ్రామంతో గల అనుబంధాన్ని గుర్తు చేశారు. రచయిత కుమారుడైన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రావు స్వగ్రామాన్ని మరిచిపోకుండా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారని కొనియాడుతూ ఆయనను సత్కరించారు.



మారేపల్లి రవీందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కుటుంబ సభ్యులు హరి ప్రకాష్ రావు సుదర్శన్ రావు, సదాశివశంకర్ పద్మలత, శీల, వసుమతి, రూపా దేవి లతోపాటు అభిమానులు బొంగోని లింగయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 17న రామగుండం ఎన్టిపిసి ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈనెల 17న రామగుండం ఎన్టిపిసి ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి పలువురు ఆసక్తి చూపుతున్నారు.రామగుండం ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష పదవికి సోమవారం రావికంటి వరప్రసాద్ నామినేషన్ వేశారు. ఈసారి ఎన్నికలను సభ్యులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పోటీదారుల సంఖ్య పెరిగిపోవడంతో ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఉపసంహారణ తదితర నియమాలు ఏర్పాటు చేశారు.

ఈ మేరకు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ నుండి ఆర్యవైశ్య కుల సంఘం సభ్యులతో కలిసి ర్యాలీగా బయలుదేరి గ్యాస్ గోదాం సమీపంలోని నామినేషన్ కార్యాలయంకు చేరుకొని ఆర్యవైశ్య ఎలక్షన్ కన్వీనర్ ద్రాక్షపెల్లి శ్రీనివాస్,కమిటి సభ్యులు వెంకటేశ్వర్లు, సురేష్,ఏకాంబరం లకు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ

ఎన్ఆర్యవైశ్య సంఘం ఎన్నికల నిర్వహణ కోసం పోటీ చేయాలనుకునే వారి నుండి నామినేషన్ లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 11, 12 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయనీ, 13 తేదీన నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే 17న ఎన్నికలు జరగనున్నాతాయని తెలిపారు. ఒక మంచి వాతావరణంలో ఎన్నికలు జరుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఆర్యవైశ్య కుల సభ్యులు వి సురేష్ గాదె%శీ%శెట్టి రాజు, పబ్బ వెంకటేశ్వర్లు, రావికంటి ఈశ్వర్,రావికంటి హరీష్,వీరకుమార్,చంద్రశేఖర్,గాదె%శీ%శెట్టి చిట్టి,రమేష్, నూక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్.



**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 11/అక్షరం న్యూస్:-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల వినయ్ క్లాత్ స్టోర్ వారి శ్యామల భాగ్యశ్రీ- శ్రీనివాస్ కుమారుడు వినయ్ వెడ్స్ వింధ్య,వివాహాని కి సోమవారం హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులకు మీ దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించిన కేసముద్రం టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్. ఈయన వెంట టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గొడవపడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఇబ్బంది కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కండేయ కాలనీ రాజేష్ థియేటర్ చౌరస్తా వద్ద కొంతమంది యువకులు సింగరేట్ పాన్ షాప్ వద్ద తాగడం విషయంలో పాన్ షాప్ యజమానితో గొడవపడి మార్కండేయ కాలనీ రాజేష్ థియేటర్ చౌరస్తాలో ప్రజలు భయాందోళనలకు గురయ్యే విధంగా రోడ్డుపై గొడవ పడడం జరిగింది. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కి సమాచారం అందిన వెంటనే బ్లూ క్లోట్స్ సిబ్బంది పెట్రో కార్ సిబ్బంది మరియు సీఐ స్వయంగా వెళ్లి గొడవకు పాల్పడిన వ్యక్తులని వెంటనే అదుపులోకి తీసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వారిని సత్ప్రవర్తన తో ఉండాలని భవిష్యత్తు లో ఏలాంటి చట్టావ్యతిరేక మైన చర్యలకు పాల్పడకుండా ఉండడం కోసం ముందస్తు చర్యలలో భాగంగా ఎమ్మార్వో ముందు బాండోవర్ చేశారు

## రఘునాథపల్లి మండలంలో బాలబాలికలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 11:**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని 1-19 సం వత్సరాల లోపు ఉన్న 9191 మంది బాలబాలికలకు గాను సోమవారం 8727 మంది బాలబాలికలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మండలంలోని నిడిగొండ పాఠశాలలో డిప్యూటీ డిఎంహెచ్చొ డాక్టర్ శ్రీదేవి విద్యార్థులకు అల్బెండజోల్ మా త్రలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 95 శాతం మంది బాలబాలికలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామని. మిస్ అయిన మిగతా వారికి ఈ నెల 18న పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సిహెచ్ ఓ సాంబయ్య, పిహెచ్ సి వైద్యాధికారి స్రవంతి. సిహెచ్ ఓ రామ్ కిషన్,ఎం ఇవో రఘునందన్ రెడ్డి, పిహెచ్సి సూపర్వైజర్లు సుజన, రజనీ, సులోచన, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా ఈనెల 13 తేదీన వరకు దరఖాస్తులు చేసుకోవాలి.

### మండల వ్యవసాయ అధికారి ముప్పిడి సూర్యనారాయణ

**కరీంనగర్ /ఇల్లందకుంట /ఆగస్టు 11/అక్షరం న్యూస్ :-**



భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ రోఫర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే ఈనెల 13వ తేదీలోపు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముప్పిడి సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాధికారి మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదని .రైతు బీమా లో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడా అవకాశం ఈ నెల 12 తేదీ వరకు మాత్రమే అవకాశం ఉంటుందని,18 నుంచి 59 సంవత్సరాల వరకు మాత్రమే అర్హులు అనగా14-08-1966 నుండి 14-08-2007 వరకు ఉన్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన ధృవ పత్రాలు,రైతు బీమా అప్లికేషన్ ఫారం,రైతు పట్టా పాస్ బుక్,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డ్, లతో మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలని వ్యవసాయ అధికారి తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్, కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్.



**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 11/అక్షరం న్యూస్:-**

కరీంనగర్ పట్టణంలోని అమరుడు పోలీసు కిష్టయ్య కుమారుడు రాహుల్ వర్ష దంపతులను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, లు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, వీణవంక మండలం మాజీ వైస్ ఎంపీపీ లతా శ్రీనివాస్ ,భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ సభ అధ్యక్షులు జోరిక సదయ్య. బండారి భూమేష్ .బండారి నరేందర్ మూగల పరశురాములు.రాజయ్య .తదితరులు పాల్గొన్నారు.

## నూలిపురుగుల మాత్రల పంపిణీ.

**కరీంనగర్/హుజూరాబాద్/ఆగస్టు 11/అక్షరం న్యూస్:-**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పీహెచ్ సి చెల్పూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజూరాబాద్ లో ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు వేసి నమిలి మింగేలా వైద్యులు పర్యవేక్షించారు . ఈ మాత్రాల వలన ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు, పిహెచ్ సి చెల్పూరు డాక్టర్. జరీనా మరియు ఆరోగ్య కార్యకర్తలు లెక్చరర్లు కే. సుగుణ, వాసుదేవరావు, రాజేశం, మురళీమోహన్, రాజశేఖర్, మల్లారెడ్డి, రాగమని, రేణుక, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు నూలి పురుగుల నిర్మూలన మాత్రలు అందజేసిన వైద్య సిబ్బంది



**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 11/అక్షరం న్యూస్:-**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ , మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ 44 ప్రభుత్వ పాఠశాలలు 56 అంగన్వాడీ కేంద్రాలు,17 ప్రైవేట్ పాఠశాలలు,4ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,3 ప్రైవేటు జూనియర్ కళాశాలలు,1 ప్రభుత్వ డిగ్రీ కళాశాల,2 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేసినట్లు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తెలిపారు. హుజరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు డాక్టర్ చందు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు.

మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 18 వ తేదీ (మ్యాప్ అప్ డే)

రోజున వేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ బిందు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సంధ్య,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,అడిదెల.మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ రత్నకుమారి,అరుణ, కుసుమ కుమారి సదానందం, వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ చేసిన సిఐ కరుణాకర్



**కరీంనగర్ /హుజూరాబాద్ టౌన్/ఆగస్టు 11/అక్షరం న్యూస్:-**

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు నెల శనివారం 16 వ తేది వరకు శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం నిర్వహిస్తారని, అనంతరం 19వ తేదీ మంగళవారం రోజున ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ఆవిష్కరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి కమిటీ నిర్వాహకులు సభ్యులు అందరూ కలసి టౌన్ సిఐ ని శ్రీ కృష్ణ జన్మాష్టమి హాజరు కావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.ఈ కార్య క్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి,సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, సంతోష్, శ్రీదేవి, రాధిక, పాల్గొన్నారు

## హుజురాబాద్ పట్టణంలో పుట్ట గొడుగుల్లా అక్రమ,అనుమతులు లేని నిర్మాణాలు

**సెట్ బ్యాక్ తీసుకోకుండా వందల నిర్మాణాలు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి**

**టౌన్ ప్లానింగ్ అధికారిపై ప్రజావాణిలో ఫిర్యాదు**

**ఫిర్యాదు కు స్పందించి విచారణ కు ఆదేశించిన అదనపు కలెక్టర్**



**కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 11/అక్షరం న్యూస్:-**

హుజురాబాద్ పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే కి ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా తమ ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా, సెట్ బ్యాక్ తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, కొన్ని నిర్మాణాలు పురపాలక సంఘం నుండి అనుమతులు పొందిన నిర్ణీత స్థలంలో కాకుండా కొద్ది స్థలానికి అనుమతులు పొంది తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు గడిచిన సంవత్సర కాలంగా యదేచ్చగా పుట్ట గొడుగుల్లా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు అని ఇట్టి విషయమై పురపాలక సంఘం హుజరాబాద్ కమిషనర్ కి సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని మున్సిపల్ అధికారుల తీరు చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తోంది తెలిపారు. ఈ క్రమంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా తప్పకుండా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఈ విషయం పై విచారణ జరపాలని మున్సిపల్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకునేంత వరకు ఉన్నత అధికారులకు సంబంధిత మంత్రి కి ఫిర్యాదు చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా సూర్య కిరణ్ తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల విధులకు ఆటంకం కల్పించిన వారిపై కేసు నమోదు.

**కరీంనగర్/ఇల్లంతకుంట/ఆగస్టు 11/అక్షరం న్యూస్:-**



ఇల్లందకుంట మండలం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం రోజున విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ వేముగంటి .అనిల్ కుమార్, అటెండర్ గోస్కుల. రాకేష్ లపై ఇద్దరు వ్యక్తులు గట్టు. సాయిరాం, పసునూటి. శివ, అనే వ్యక్తులు కార్యాలయం లోపలికి వచ్చి ఆదివారం (తేదీ 10.08.2025.) రోజున సెలవు రోజు ఎందుకు ఆఫీసుకు వచ్చారంటూ తీవ్ర పదజాలంతో దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కల్పించినందుకు గాను సోమవారం రోజున తాసిల్దార్ కార్యాలయ అసిస్టెంట్, అటెండర్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏ. క్రాంతి కుమార్ తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆవు మృతి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 11 అక్షరం న్యూస్:**
గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆవు మృతి చెందిన సంఘటన రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని పెద్దపల్లి మంథని ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే సోమవారం వేకువజామున గుర్తు తెలియని వాహనం ఆవుపై దూసుకెల్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. జాతీయ రహదారిపై మూగజీవి కళేబరం పడి ఉండడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడడం తో స్థానిక బి ఆర్ ఎస్ నాయకుడు బూరుగు రాజు గ్రామపంచాయతీకీ సన్మాచారం తెలపడంతో క్రేన్ సహాయంతో ఆవు కళేబరాన్ని తొలగించడం జరిగింది.ఆవుకు సంబంధించిన యజమాని వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు–11 అక్షరం న్యూస్**
ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని 7వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ స్కిల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పిల్లలకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులకు చదవడం తో పాటు చదివిన అర్థం చేసుకోవడం కూడా రావాలని ఆ దిశగా మన బోధన ఉండాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో గేట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని , అవసరమైన నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట హెడ్మాస్టర్ నరసింహా రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లి ఫ్యాక్ లోరైతులు సభ్యత్వ నమోదు చేసుకోవాలి

**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)ఆగష్టు 11:**



మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్వరలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ గా రూపాంతరం చెందనుందని, మండలంలోని ప్రతి ఒక్క రైతు సభ్యత్వ నమోదు చేసుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కంచనపల్లి పీఏసీఎస్ త్వరలో పార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజెషా రూపాంతరం చెందడం వల్ల రైతులకు చౌక ధరలో యూరియా, లాంగ్ టర్మ్ రుణాలతో పాటు పంట రుణాలు సకాలంలో లభించే వెసులుబాటు కలుగుతుందని అన్నారు. పాత సభ్యత్వం కలిగిన వారితో పాటు కొత్త రైతులు సైతం సభ్యత్వ నమోదు చేసుకోవాలి. అందు కోసం రైతు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, రెండు పాస్పోర్టు సైజు ఫోటోలు, రూ.2వేలు చెల్లించాలని తెలిపారు. ఇతర వివరాల కోసం 8501893620 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## శ్రీమహాదేవ స్వామి ఆలయంలో అభిషేకాలు...ప్రత్యేక పూజలు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) ఆగష్టు 11:**
మండలంలోని ఆలయాలలో మూడవ శ్రావణ సోమవారం పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు...ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్-రేణుక దంపతులు అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు కార్యక్రమంలో హరీష్-కవిత దంపతులు. లగిశెట్టి లింగయ్య. పోకల పోషనాదం. బచ్చు శ్రీనివాస్, కూరెళ్ల వేదక మార్, వినయ్ కుమార్, కృష్ణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకుడు పిండిప్రోలు శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను బలోపేతం చేసే దిశగా పట్టిష్ట చర్యలు...

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు - గ్రీన్ ఎనర్జీ పాలసీ క్రింద పెద్దపల్లి జిల్లాలో పి.ఏ.సి.ఎస్ ద్వారా 4 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి 4 నెలల కాలంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ పనులు పూర్తి -మంథని మండలం గుంజపడుగు గ్రామం వద్ద 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు–11 అక్షరం న్యూస్
రైతులను బలోపేతం చేసే దిశగా సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అనుబంధ రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు లతో కలిసి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వేరు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో 5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు శివారులో పి.ఎం కుసుమ్ క్రింద 3.5 కోట్ల రూపాయలతో 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలో నంది మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్న పేట, మంథని ప్రాంతాలలో 1 మెగా వాట్ చొప్పున ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 4 నెలల కాలంలో ఈ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం, గ్రిడ్ కనెక్షన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. చిల్లపల్లి గ్రామంలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాము లను 7 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. గుంజపడుగు ప్రాంతంలో సహకార బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆర్.బి.ఐ కు పంపాలని మంత్రి సూచించారు. సహకార శాఖ లో 20 సంవత్సరాల కాలంగా తన వంతు కృషి చేస్తున్న కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతు సోదరులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అనుబంధ రంగాలైన గోదాముల నిర్మాణం, పి.ఏ.సి.ఎస్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు నువ్వంటి కార్యక్రమాల వల్ల రైతులను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా తప్పదు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసినా , నిషేధిత ప్లాస్టిక్ వినియోగించినా జరిమానా విధించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %d% రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె.అరుణశ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య పర్యవేక్షకులు, నీటి సరఫరా సిబ్బంది , మెప్మా సిబ్బంది , వార్డు అధికారులతో వేర్వేరుగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పర్యవేక్షకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రోడ్లు , కాలువలు , ఓపెన్ ప్లాట్ లలో చెత్త వేసి అపరిశుభ్రత కు కారణమవుతున్నవారి నుండి జరిమానా వసూలు చేయాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త , పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. మురుగు నీటి కాలువల్లో పూడిక తీత , స్ప్రే , ఫాగింగ్ , ఆయిల్ బాల్స్ వేయడం వంటి అన్ని పనులు ప్రణాళికా బద్ధంగా నియమిత షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని అన్నారు. ప్రతి స్వచ్ఛ ఆటో పూర్తి సామర్థ్యంతో రెండు సార్లు డంపింగ్ యార్డ్ కు వెళ్లాలని అన్నారు. వాహనాలన్నిటినీ మంచి కండిషన్ లో పని చేసేలా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకొని జ్వరాలు ఎక్కువగా వస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అనంతరం నీటి సరఫరా విభాగం సిబ్బందితో మాట్లాడుతూ పైప్ లైన్ లీకేజీ లను గుర్తించి వెంటనే మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. ప్రతి రోజు నిర్ణీత వేళల్లో ఒకే సమయానికి నీటి సరఫరా చేయాలని అన్నారు ఒకే ఇంటికి రెండు నల్లా కనెక్షన్లు ఉంటే ఒకటి తొలగించాలని అన్నారు. . ప్రతి ఉపరితల ట్యాంక్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచి మొక్కలు నాటాలని అన్నారు. మెప్మా ఆర్ పి లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన నిరుపేద మహిళలకు గుర్తించి కొత్త స్వశక్తి సంఘాలు , సమాఖ్యలు ఏర్పాటు చేయాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. పి ఎం స్వ నిధి పథకం ద్వారా లబ్ధి చేకూర్చుటకు అర్హులైన వీధి వ్యాపారులను గుర్తించాలని అన్నారు. రుణాలను రికవరీ చేయడంలో సహకరించని నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ ఉత్సవం చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునే దిశగా స్వశక్తి మహిళలను ప్రోత్సహించాలని అన్నారు. వార్డు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నులు , లైసెన్స్ రుసుం చెల్లించి సహకరించేలా వినియోగదారులను చైతన్య పరచాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు . ఈ సమావేశాల్లో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తదితరులు పాల్గొన్నారు. కాగా వంద రోజుల కార్యాచరణ లో భాగంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సోమవారం రామ్ నగర్ లో పరిసరాల పరిశుభ్రత , తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు . అలాగే డి ఆర్ సి సి , క%తీ%పోస్ట్ యార్డ్ , డంపింగ్ యార్డ్ సందర్శించి అక్కడ పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమాల్లో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు దొడ్డు బియ్యం సరఫరా పై మంత్రి అడ్లూరి ఆగ్రహం

**జగిత్యాల /వెల్గటూర్/అక్షరం న్యూస్:**



– కరీంనగర్ జిల్లా చింతకుంటలోని బాలికల ప్రభుత్వ గురుకుల పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాలలోని పలు సమస్యలపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మంత్రికి గత 15 రోజులు గా నాణ్యత లేని దొడ్డు బియ్యంతో వంట చేస్తున్నారని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని తక్షణమే సీరియస్ గా తీసుకున్న మంత్రి కరీంనగర్ డీఎస్ఓ తో ఫోన్లో మాట్లాడి తక్షణ నాణ్యత గల బియ్యాన్ని వెంటనే మార్చాలని ఆదేశించారు అనంతరం సివిల్ సప్లై కమిషనర్ చౌహన్తో ఫోన్లో మాట్లాడి బాధ్యతారహితంగా వ్యవహరించిన డిఎస్ఓ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.అట్టి సమస్యను రెండు రోజుల్లోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు అభివృద్ధి పనులకు సూచనలు ఇచ్చారు. మెస్ పరిసరాల అభివృద్ధి అవుట్సోర్సింగ్ సిబ్బంది నియామకం అదనపు వాటర్ ప్లాంట్ నిర్మాణం వారం రోజుల్లో స్టీల్ వంట పాత్రలు ఏర్పాటు, స్కూల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, క్యాంపస్ లో ఎలక్ట్రిషన్ నియామకం, అదేవిధంగా విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం బాస్కెట్ బా ల్ కోర్టు మైదానం అభివృద్ధికి మంత్రి హామీ ఇచ్చారు. వారం లోపల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఎస్సీ విద్యార్థుల సంక్షేమంపై రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన దృష్టి సంకల్పమని ప్రభుత్వం పూర్తిగా గురుకుల పాఠశాలపై కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్యాస్ స్టవ్వు సిలిండర్ల రిపేరు షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

## గ్యాస్ స్టవ్ లు, రిపేర్ షాప్ యజమానుల బాండోవర్

## గ్యాస్ రీఫిలింగ్ చేయడం చట్టరీత్యా నేరం: గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో కలిసి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లక్ష్మి నగర్ లో కొంతమంది గ్యాస్ స్టవ్వు సిలిండర్ల రిపేరు పేరుతో షాప్ లలో పెద్ద గ్యాస్ సిలెండర్ నుండి చిన్న సిలెండర్ లలో గ్యాస్ రీఫిలింగ్ చేస్తున్నారు అని సమాచారం మేరకు ప్రజా భద్రత చర్యలలో భాగంగా గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని అన్ని గ్యాస్ స్టవ్, సిలెండర్ వస్తావులకు సంబంధించిన షాపులని ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... కొంతమంది షాపు యజమానులు, కొంతమంది వ్యక్తులు అక్రమార్జనకు అలవాటు పడి చట్ట విరుద్ధంగా పెద్ద సిలిండర్ లను గ్యాస్ రిపేర్ షాపు యజమానులకు అమ్మడం, అట్టి గ్యాస్ ను షాప్ యజమానులు చిన్న సిలిండర్లలోకి మరియు ఎలక్ట్రిక్ డిసి మోటార్ల ద్వారా పైపులు బిగించి కార్లలో గ్యాస్ రీఫిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలా గ్యాస్ నింపే క్రమంలో కొద్దిరోజుల క్రితం గ్యాస్లు సిలిండర్ నుండి మంటలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారని కొంతమంది వెంటనే స్పందించడం వల్ల మంటలు ఆర్పగలిగారని లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది అన్నారు. చట్ట విరుద్ధంగా సిలిండర్ ల నుంచి గ్యాస్ రీఫిలింగ్ చేయడం నేరం మరియు వారికి సిలెండర్ లు అమ్మి సహకరించిన వారు కూడా నేరస్తులుగా పరిగణించబడతారు. ప్రజలు నివాసం మరియు రద్దీగా ఉండే ప్రాంతాల్లో, షాప్ లలో నింపి ఉన్న గ్యాస్ సిలెండర్స్ నిల్వ చేయడం ప్రమాదకరం. వాటిని గ్యాస్ గోదాం లలోనే ఉంచాలి. గ్యాస్ స్టవ్, సిలెండర్ షాప్ లలో రీఫిలింగ్ చేయడం అనేది ప్రమాదకరం. ఇలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజా భద్రతకు, జీవనానికి భంగం కలిగించే విధంగా భవిష్యత్తులో చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడకుండా, ప్రవర్తించకూడదని ముందస్తు చర్యలలో భాగంగా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు రిపేరు చేసే యజమాలను అందులో పని చేసే వారిని బైన్డోవర్ చేయడం జరిగిందని సిఐ ప్రకటన తెలిపారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 11 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన ఆవునూరి పద్మ తమ ఇండ్లు శిథిలావస్థలో ఉందని తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త రామన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు .పాలకుర్తి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన రామ్మోహన్ రావు సర్వే నెంబర్ 503 లోని ప్రభుత్వ భూమిలో పంపు కట్టారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల,వృద్ధులు వితంతువులు, చేయూత

### ఫెన్షన్ దారులకు ఫెన్షన్ పెంచకుంటే రేవంత్ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి.చిన్న సుబ్బారావు మాదిగు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 11/అక్షరం న్యూస్ :-o**

కేసముద్రం మండలంలో సోమవారం మండల కమిటీ సమావేశం వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్ పి జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు పెండింగ్ పెన్షన్లు మంజూరు చేయాలని పెన్షన్లు పెంచుతానని హామీ ఇచ్చిన పెన్షన్ పెంపు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న మరిపెడ ( బంగ్లా ) మండల కేంద్రంలో జరిగే డోర్నకల్ నియోజకవర్గం సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కేసముద్రం మండల కేంద్రంలో వికలాంగులు చేయూత పింఛన్దారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ 20 నెలలు గడుస్తున్న ఇప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు లేదని,మరియు పింఛన్లు పెంచుతామని మాటతప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై తాడోపేడో తేల్చుకోవడం కోసం సెప్టెంబర్ 3న చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈనెల 19న గౌరవ మందకృష్ణ మాదిగ మరిపెడ మండల కేంద్రంలో జరుగు నియోజకవర్గ సదస్సుకు విచ్చేస్తున్నారు కాబట్టి అధిక సంఖ్యలో పెన్షన్దారులు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు ,మండల ఇంచార్జి రాంపల్లి వెంకన్న,జిల్లా నాయకులు తేజవత్ సుమన్,రామకోటి,సౌరపు సూరయ్య,వల్లందాస్ సుదర్శన్,చిలకలపల్లి యాకయ్య, యాకన్న ,చింతల రాములు,మౌనిక,కుంచం కాంతమ్మ, మునిగ రత్నం,మంగమ్మ,బానోతు రూప్లీ, అంగోత్ లక్ష్మీ,రంగమ్మ,బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఉర్సు ఉత్సవాలకు 2 క్వింటాల బియ్యం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు

### అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా మీ వెంటే ఉంటాయి ముస్లిం సోదర సోదరీమణులు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 11/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ అమీర్ బాబా దర్గా నందు ముస్లిం సోదర, సోదరిమనులు లు ఈ నెల ఆగస్టు 16 న జరుపుకునే ఉర్సు ఉత్సవాలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉర్సు కమిటీ ముస్లిం పెద్దలు అడిగిన వెంటనే స్పందించి వారికి 2 క్వింటాల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ. ఉర్సు ఉత్సవాలకు అడిగిన వెంటనే స్పందించి 2 క్వింటాల బియ్యం అందజేసిన వారికి వారి కుటుంబానికి అల్లా ఆశీర్వాదంతో పాటు వారు చేసే ప్రతి పనిలో ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎండి అమీర్ పాషా, నాయబ్ సదర్ షేక్ ఇసుబ్, ఎండి యాకుబ్ పాషా, సభ్యులు ఎండి సైదులు, ఎండి యాకూబ్ పాషా, ఎండి మహమ్మద్,ఎండి అజారుద్దీన్,షేక్ భాషా మియా,షేక్ మహాబెల్లి, ముజాఫర్ లు ఎస్కే అన్వర్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కుక్కల గూడూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామగుండం నియోజకవర్గ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి కి కుక్కల గూడూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టి గా సమన్వయము చేసుకుంటూ ముందుకు పోవాలని విజ్ఞప్తి చేశారు. అయితే సాగునీటి రంగం కానీ, వ్యవసాయ రంగం గానీ బిఆర్ఎస్ పార్టీ హయాంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లిందని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నియంత పాలనలో రైతులు పలు కష్టాలు ఎదుర్కొంటున్నారని భవిష్యత్తులో తప్పకుండా మన ప్రాంతంలో రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, రైతుకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాన్ని నిలదీస్తూ రైతు పక్షాన నిలబడతానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో కుక్కలాగూడూర్ మాజీ సర్పంచ్ గొంద్ర చందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కుదిరే సతీష్, ఉపాధ్యక్షులు సట్ట ఏలీయా. నాయకులు,మేకల మొగిలి , ఆలేటి శంకరయ్య,మహేష్, గొంద్ర విష్ణు, బండారి కార్తీక్. ముద్దసాని సాగర్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పురిగిరి క్షత్రియ పెరిక సెంటినరీ కాలనీ అధ్యక్షునిగా ఉగ్గే కుమార్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 11 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సెంటినరీకాలనీ శాఖ పురిగిరి క్షత్రియ పెరిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమలో సెంటినరీ కాలనీ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఉగ్గే కుమార్, ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్, కోశాధికారిగా కందుల సదయ్య లను ఆదివారం సెంటినరీ కాలనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే గౌరవ అధ్యక్షులు గా చుంచు కనకయ్య.గౌరవ సలహాదారు గా నరెడ్ల శ్రీనివాసరావు, బుద్ధె శంకరయ్య, ఉపాధ్యక్షులు గా మార్త సతీష్, దుండె రాజేందర్. సహాయక కార్యదర్శులుగా నరెడ్ల రమేష్, కార్యవర్గ సభ్యులు గా కొట్టే భీమయ్య, చింతం మహేందర్,అంకతి సంతోష్,గొర్ల కుమార్, దొంగరి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ పెరిక కుల సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సభ్యులు బతుల రమేష్, చింతం కిరణ్ కుమార్, రామ్నేని రవి, దుండే తిరుపతి, దొమ్మటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మందులు వేస్తున్న డాక్టర్లు



**వంశీ కృష్ణ/మహబూబాబాద్ /కేసముద్రం**

జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నంబి కిషోర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా అవసరం అన్నారు.విద్యార్థులు నులిపురుగుల బారిన పడకుండా శారీరక,మానసిక ఆరోగ్యం,రోగనిరోధక శక్తి పెంచడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు.నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్, సూపర్వైజర్ చారి,ఏఎన్ఎంలు జయమ్మ, మమత,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యతను నిర్మూలించి అక్షరాస్యత శాతాన్ని పెంపొందించాలి



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 11 అక్షరం న్యూస్**

నిరక్షరాస్యతను నిర్మూలించి అక్షరాస్యత శాతాన్ని పెంపొందించడానికి నవభారత్ సాక్షరతా కార్యక్రమం , ఉల్లాస్ ఉపయోగపడుతుందని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి.మాధవి అన్నారు ఉల్లాస్ కార్యక్రమం పై మండల రిసోర్స్ పర్సన్స్ కి శిక్షణ ఇచ్చేందుకు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డిఈఓ. మాట్లాడుతూ అక్షరాస్యత లేనంత మాత్రాన వయోజనులను తక్కువ అంచనా వేయకూడదని వారికి అపారమైన జీవితానుభవం ఉంటుందని అన్నారు చదువురాని వారందరికీ అక్షరాలు నేర్పించడానికి ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరినారు జిల్లాలోని 14 మండలాల నుండి 28 మంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ జక్కం శ్రీనివాస్, సిహెచ్. స్వరూప్ చంద్, బి. అనిల్ ప్రసాద్ జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవడం వాలంటీర్లను ప్రోత్సహించడం, అక్షరాస్యతా కేంద్రాల నిర్వహణ, వయోజన విద్య బోధనా పద్ధతులు పాఠ్యాంశాల మార్గదర్శకాల గురించి వివరించారు ఈ కార్యక్రమాన్ని జిల్లా వయోజన విద్య ఏపీవో ఎం.శ్రీనివాస్ సమన్వయ పరచగా కోర్సు డైరెక్టర్ గా పెద్దపల్లి ఎంఈఓ టీ.సురేందర్ కుమార్ వ్యవహరించారు.

# కుల సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తా

**- పురుగిరి క్షత్రియ పెరిక అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఉగ్గే కుమార్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 11 అక్షరం న్యూస్:**

పురగిరి క్షత్రియ పెరిక కుల సంఘ%శీ% అభివృద్ధి కొరకు తన శక్తి మేరకు కృషి చేస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడతానని రామగిరి మండల సెంటినరీ కాలనీ శాఖ పురిగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షులు, రాజాపూర్ మాజీ సర్పంచ్ ఉగ్గే కుమార్ అన్నారు. సెంటినరీ కాలనీ శాఖ పురుగురి క్షత్రియ పెరిక సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘం అంత ఐక్యంగా ఉంటేనే కులంలో ఉన్న ప్రజలందరూ అభివృద్ధి చెందుతారని కులంలో ఉన్న పేద కుటుంబాలకు సహాయం చేసి సంఘం అభివృద్ధికి తోడ్పడచ్చని ఆయన అన్నారు. తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతనంగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భీమ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 11 అక్షరం న్యూస్:**

05- జూన్ 2025 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. సోమవారం రామగిరి మండలం రత్నాపూర్ లోని రైతు వేదిక ఆవరణలో రైతుల నుండి రైతు బీమా దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు (14- అక్టోబర్-1966 నుండి 14- అక్టోబర్-2007 మధ్య జన్మించినవారు) కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులు అని తెలిపారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని సమర్పించాలి. రామగిరి మండలంలో కొత్తగా 427 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయి. వీరిలో అర్హులైన రైతులందరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా పాస్ బుక్ వచ్చిన వారు ఆగస్టు 13 లోగా అప్లికేషన్ ఫారంలను ఏఈఓ ల వద్ద దరఖాస్తు చేయాలని తెలిపారు. ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవరణలు చేసుకోవాలనుకుంటే, ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సూచించారు.

## ఆర్మీ సైనికుని సన్మానించిన బీజేపీ నాయకులు



**హుస్నాబాద్/సిద్దిపేట ఆగష్టు 11(అక్షరం న్యూస్)**

హర్ ఘర్ తిరంగా అభియాన్" కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన మర్యాల వెంకట్ రెడ్డి 1987లో ఆర్మీలో చేరి, అనేక హెూదాలో పని చేయగా, వారు ఈ దేశానికి చేసిన సేవలను గుర్తిస్తూ, గౌరవిస్తూ వారిని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి వెంకట్ రెడ్డిని శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధృడమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని తెలిపారు. మోదీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మ నిర్భర భారత్ కు నిదర్శనం, ప్రతి పౌరుడికి గర్వకారణమన్నారు. వెంకట్ రెడ్డి 1987లో ఆర్మీలో చేరి ఆశ్వధళం, సిపాయి, లాస్ నాయక్, నాయక్ హెూదాలో పని చేశారు. మొదటగా 1987లో గయాలో ట్రేనింగ్ పొంది, 1988లో జమ్మూ కాశ్మీర్ లోని నవసేరా సెక్టార్ లో , 1991 అరుణాచల్ ప్రదేశ్, 1993లో జమ్మూ కాశ్మీర్, వెస్ట్ బెంగాల్, వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించి, 2004లో రిటైర్మెంట్ అయ్యారని తెలిపారు. వారు ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, ధైర్యసాహసాలతో ఆ కాలంలో సైన్యంలో చేరడం గర్వకారణమైన విషయమని, వారికి కృతజ్ఞతలు తెలిపి, అభినందనలు తెలియజేశారు. దేశ సైన్యంలో పని చేసిన వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, రాజు, వర్షిత్, నాయకులు పాల్గొన్నారు.

# మల్టీ డిపార్ట్మెంటల్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా ) ఆగస్టు 11 అక్షరం న్యూస్:**

అంకిత భావంతో విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు ,రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి. హెచ్. వెంకట రమణ అన్నారు.

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 , ఏ.పీ.ఏ ఏరియా వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులకు సోమవారం నాడు మల్టీ డిపార్మెంటల్ సమావేశం కార్యక్ర నిర్వహణ పై సమీక్ష నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా జి.యం లు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ మల్టీ డిపార్మెంట్ కార్యక్రమాలు అన్ని గనుల, విభాగాలలో దశల వారీగా నిర్వహించి ప్రతి ఉద్యోగికి సంస్థ స్థితిగతులను వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్లు వై. వి. శేఖరబాబు, కె. యాదయ్య, ఎస్వోటుజియంలు యం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ లు జె. రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, ఐఈ డిజియం కె. చంద్ర శేఖర్, విభాగాధిపతులు బాను ప్రసాద్ రావు, కాశీ విశ్వేశ్వర రావు, బి. సుదర్శనం, రాజేంద్ర కుమార్, సి. జె. సురేఖ, జనార్ధనరెడ్డి, అధికారులు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, రఘురామ్, పాపయ్య, శ్యామల, సునీల్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్షణాల్లో ఫోన్ మాయం చేసిన ఇద్దరు దొంగలు




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 11 అక్షరం న్యూస్**

అందరూ చూస్తుండగానే షాప్ లో నుండి చార్జింగ్ పెట్టిన ఫోన్ దొంగతనం చేసి పారిపోయిన ఘటన ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు చోటుచేసుకుంది పెద్దపల్లి పట్టణంలోని పెద్దమ్మనగర్ లో గల కాలువ దగ్గర ఉన్న కిరణం షాప్ వద్ద ఈ ఫోటోలో బైక్ పైన ఉన్న ఇద్దరు దొంగలు షాప్ వద్దకు వచ్చి సిగరెట్ కనుగొలు చేసారు అనంతరం షాపు వద్దనే అతను సిగరెట్ తాగుతుంటే షాప్ యజమాని ప్రక్కన ఉన్న ఫ్రెండ్ తో మాట్లాడుతున్నానని తెలిపాడు అక్కడే ఛార్జింగ్ పెట్టి ఉన్న మొబైల్ గమనించిన దొంగ మరో వ్యక్తికి బైక్ స్టార్ట్ లో ఉంచమని చెప్పగా ఫోన్ ని లాక్కొని సిగరెట్ తాగుతున్నట్టు నటించిన వ్యక్తి క్షణాల్లో బైక్ పై పారిపోయాడు ఇది గమనించిన షాప్ యజమాని వెంబడించిన ఇద్దరు దొంగలు దొరకలేదని అన్నారు బైక్ కి ముందు నెంబర్ ప్లేట్ లేదని వెనకాల సగం వరకే నెంబర్లు ఉన్నట్లు తెలిపారు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫోన్ దొంగతనం జరిగిందని వివరించగా సిసి ఫుటేజ్ లో వాళ్ళిద్దర్నీ గుర్తించారు ఇద్దరు ప్లాన్ ప్రకారమే వచ్చి దొంగతనం చేస్తినట్లు గమనించారు

## ఘనంగా జాతీయ నులిపురుగులు దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 11/అక్షరం న్యూస్/**

కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చర్ల ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్ర పరిధిలోని 56 అంగన్వాడి సెంటర్లు 40 గవర్నమెంట్ స్కూల్స్ కే జీ బీవీ ఏకలవ్య స్కూల్ ప్రైవేట్ స్కూళ్ల లో ఒక సంవత్సరం మొదలుకొని 19 సంవత్సరాల లోపు పిల్లలు అందరికీ నులిపురుగుల నివారణ కొరకు కొరకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇవ్వడం జరిగినది. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మొత్తం ఒక సంవత్సరం మొదలుకొని 19 సంవత్సరాల విద్యార్థులు 5535 మంది ఉండగా అందులో 98 శాతం మందికి ఆల్బెండజోల్ టాబ్లెట్ మింగించటం జరిగినది. వివిధ కారణాలతో స్కూలు కి రాలేకపోయిన విద్యార్థుల కొరకు 18 వ తారీఖున మాప్ అప్ డే ఉంటుంది. ఆరోజు మిగిలిన విద్యార్థులు కూడా ఆల్బెండజోల్ టాబ్లెట్లు మిగించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల చురుకుదనానికి రక్తహీనత నివారణకు ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని కనుక ఏ ఒక్క విద్యార్థి ఈ టాబ్లెట్ వేసుకోకుండా ఉండకూడదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొబైల్ డాక్టర్ సచిన్ ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ సందీప్ డాక్టర్ స్ఫూర్తి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులుగా మేకల మారుతి యాదవ్ ప్రమాణస్వీకారం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 11 అక్షరం న్యూస్:**

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షులుగా మేకల మారుతి యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని శ్రీలక్ష్మి కార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రేకులపల్లి శశాంక,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మొర భంద్రేశం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ 2025-2026 నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులుగా మేకల మారుతి యాదవ్, కార్యదర్శిగా అబ్బు కేశవ రెడ్డి, కోశాధికారిగా కొప్పుల శ్రీపాద రావు, చీఫ్ కో ఆర్డినేటర్ గా మొల్మురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కదారి కళాధర్ రెడ్డి, దుబ్బాక సత్య రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా డా. శరణ్య యాదవ్, ఎడ్యుకేషనల్ సర్వీస్ ఇంచార్జిగా జి. సత్యనారాయణ, మెంబర్షిప్ ఇంచార్జిగా కాటం సత్యం, మీడియా ఇంచార్జ్ గా పీవీ రావు, సోషల్ సర్వీస్ ఇంచార్జిగా టీవీ సురేష్ బాబు, క్లబ్ డైరెక్టర్ లుగా మిరియాల రాజి రెడ్డి,గంట వెంకటరమణ రెడ్డి,పున్నం మధుకర్ రెడ్డి,ఎల్లంకి రామారావు,బెల్లం శ్రీనివాస్, దొడ్ల శ్రీనివాస్, ఇ. లక్ష్మీ నారాయణ, జి. శ్రావణ్ కుమార్, గుండా శ్రీనివాస్, ఎలువక ఓదెలు,పరామకుషం శ్రీనివాస్ చారిలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంలో లైన్స్ క్లబ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని, సేవ చేయాలనుకునే వారికి లైన్స్ క్లబ్ ఒక మంచి వేదిక అవుతుందని తెలిపారు, నూతన కార్యవర్గానికి పలుకురు ప్రముఖుల హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానికంగా ఉండరు... సమయపాలన పాటించరు

**సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పై కలెక్టర్ దృష్టి పెట్టాలి -బిఎస్ ఎఫ్ ఐ మండలాధ్యాక్షుడు కొట్టే నవీన్**



**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల ఆగస్టు 11/ అక్షరం న్యూస్/**

మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్ నందు శీలం సంతోష్ అధ్యక్షతన బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మండలం అధ్యక్షులు కొట్టే నవీన్ హాజరైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లోని విద్యార్థులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ కాలేజీలో పర్యటించి కాలేజీలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. కాలేజీలో ఉన్న అధ్యాపకులు సగానికి పైగా ఎవరూ కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని స్థానికంగా ఉండడం లేదని ఇష్టానుసారంగా సమయపాలన పాటించకుండా వస్తున్నారని ఆయన అన్నారు. క్లాస్ రూమ్ లలో సెల్ ఫోన్లు మాట్లాడుతున్నారు. కళాశాల లోని అధ్యాపకులు గ్రూప్ లుగా ఏర్పడి గ్రూప్ రాజకీయాలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారానీ అన్నారు. కాలేజీ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. దట్టమైన పోదలు పెరగడం వల్ల విష సర్పాలు తిరుగుతున్నాయి. విద్యార్దులను దృష్టిలో ఉంచుకొని పరిసరాలను శుభ్రం చేయించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సమయ పాలన పాటించాలన్నారు. లేనియెడల బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షుడు ఎం ఎల్ నారాయణ నీలం సంతోష్ కట్ట రాజేష్ జంజీరాల సుజిత్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్ కోసం మెరుగైన పథకం..

## వాత్సల్యతో వచ్చే లాభాలెన్నో..!



ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు, అవసరాలు సగటు మధ్యతరగతి కుటుంబాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా పిల్లల చదువుల ఖర్చులు తల్లిదండ్రులు ఆలోచిస్తే ఆందోళన చెందుతున్నారు. ఖర్చులు ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ ఎలా? అని ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భవిష్యత్ అవసరాలకు ఇప్పటి నుంచే పొదుపు చేసుకునే ఓ కొత్త పథకం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల వాళ్లు తమ పిల్లల భవిష్యత్తు కోసం క్రమశిక్షణతో పొదుపు చేయడంలో తరచుగా ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం గత సంవత్సరం వినూత్నమైన ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించింది. ఖాతాదారులకు నెలవారీ పొదుపును అలవాటు చేయడంతో పాటు వారి పిల్లల భవిష్యత్‌ను ఈ పథకం ద్వారా మెరుగుపర్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పొదుపు-కమ్-పెన్షన్ పథకాన్ని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఆర్‌డీఏ) నియంత్రిస్తుంది. ఈ పథకంలో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయవచ్చు. అలాగే పిల్లలకు 18 ఏళ్లు వచ్చిన తర్వాత విద్య, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించేలా ఈ స్కీమ్‌ను రూపొందించారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వాత్సల్య (ఎన్‌పీఎస్ వాత్సల్య) అనేది ఒక నెలవారీ కాంట్రిబ్యూటరీ పథకం. ఇది తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డబ్బు ఆదా చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు గరిష్ట పరిమితి లేకుండా నెలకు కనీసం రూ. 1,000 పెట్టుబడి పెట్టవచ్చు. ఇది తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన పొదుపు అలవాటును పెంపొందించడానికి సహాయపడుతుంది. ఆ పొదుపు చేసిన సొమ్మును భవిష్యత్తులో వారి విద్య కోసం ఈ డబ్బును ఉపయోగించుకోవచ్చు. మీ పిల్లలకు బిడ్డకు 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఆ ఖాతాను సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా సులభంగా మార్చుకోవచ్చు. ఈ ప్రక్రియలో భాగంగా 18 ఏళ్లు నిండిన తేదీ నుంచి మూడు నెలల్లోపు కొత్త కేవైసీని పూర్తి చేయాలి.మీరు మీ మైనర్ పిల్లల కోసం సులభంగా, త్వరిత ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను తెరవవచ్చు.అధికారిక ఎన్‌పీఎస్ వెబ్‌సైట్‌కి వెళ్లి, ఎన్‌పీఎస్ వాత్సల్య కోసం మూడు సీఆర్‌ఏలలో ఒకదానిని ఎంచుకోవచ్చు. ప్రోటీన్, కిఫిన్ టెక్, సీఏఎంఎస్ ఎంపికల్లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు. మీరు సీఏఎంఎస్ ట్యాబ్‌పై క్లిక్ చేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తే కొత్త ట్యాబ్ ఓపెన్ అవుతుంది. ఎన్‌పీఎస్ వాత్సల్య(మైనర్) కింద పేరు, పుట్టిన తేదీ, సంరక్షకుడి పేరు, సంరక్షకుడి పాన్, సంరక్షకుడి పుట్టిన తేదీ, సంరక్షకుడి ఈ-మెయిల్ ఐడీ, సంరక్షకుడి మొబైల్ నంబర్‌తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి అన్ని వివరాలను నింపిన తర్వాత దిగువన ఉన్న ఓపెన్ ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతా ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. ఈ ఖాతా మైనర్ పేరుతో తెరుస్తారు. ముఖ్యంగా ఆ వ్యక్తికి 18 ఏళ్లు వచ్చే వరకు వారి సంరక్షకుడి ద్వారా నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ అంతటా మైనర్ ఏకైక లబ్ధిదారుడిగా



# బిజినెస్

## ఉన్నోడికి.. లేనోడికి ఇదొక్కటే తేడా..

## తెలుసుకోకుంటే మీరెప్పటికీ పేదవారే..




డబ్బు సంపాదించడమెలా అని గూగుల్ లో వెతికితే మొదటి స్థానంలో మనకు కనిపించేది ఈ పుస్తకమే. 2002లో రాబర్ట్ డి. కియోస్కి అనే రచయిత రాసిన ఈ పుస్తకం ఇప్పటి వరకు 46 మిలియన్ కాపీలు అమ్ముడైంది. ప్రపంచవ్యాప్తంగా 109 దేశాలలో 51 వేర్వేరు భాషల్లోకి అనువదించారు. తెలుగులోనూ ఉంది.. ప్రపంచంలో డబ్బున్నవారు మరింత ధనికులుగా పేదవారు నిరుపేదలుగా మారిపోతునే ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా డబ్బు సంపాదించే మార్గాల కోసం మనిషి అన్వేషిస్తూనే ఉన్నాడు. అసలింతకీ డబ్బు సంపాదించడం ఎలా? డబ్బు వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? అనే విషయాలను రిచ్ డాడ్ పూర్ డాడ్ అనే పుస్తకంలో వివరించారు. మరి అలా అయితే ఈ పుస్తకం చదివిన వారంతా ధనవంతులవుతున్నారా? అని మీకు సందేహం కలగవచ్చు. ఈ పుస్తకంలోని అసలు సారాంశాన్ని గ్రహించగలిగితే డబ్బును తేలికగా సంపాదించడమెలాగో మీకే తెలుస్తుంది. రిచ్ డాడ్ పూర్ డాడ్ లో ఉన్న సీక్రెట్స్ ఏంటో క్లుప్తంగా తెలుసుకోండి.. నిజానికి ఈ పుస్తకం చదివిన వారంతా ధనికులేం అయిపోరు. ఇందులో రచయిత చెప్పాలనుకున్న అసలు సారాంశాన్ని అర్థం చేసుకోగలగాలి. తద్వారా మీకున్న అన్ని ప్రశ్నలకు సమాధానం దానికదే దొరుకుతుంది. ధనవంతులు కావాలంటే డబ్బు సంపాదించాలనే అపోహను ఈ పుస్తకం పటాపంచలు చేస్తుంది. కష్టపడి పనిచేస్తేనే కనకవర్షం కురుస్తుందా అనే సందేహాలను కూడా ఇందులో వివరణ ఉంది. రాబర్ట్ తెలిపిన వివరాల ప్రకారం. మీ ఆర్థిక పరిస్థితి మీ తెలివితేటల మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయం అర్థం చేసుకోలేకపోతే మీరెప్పటికీ పేదవారుగానే ఉండిపోతారు. మధ్యతరగతి వ్యక్తి డబ్బు ఉన్నా మధ్యతరగతి జీవితానికే అంకితమైపోతాడని చెప్తాడు. ఇందులో ధనిక, పేద వర్గాల వ్యక్తుల మనస్తత్వాన్ని వివరించారు. పేద మధ్యతరగతి వారు బాధ్యతలను స్వీకరిస్తారు. తెలివైన వ్యక్తులు మాత్రమే డబ్బును సంపాదించగలరని అంటాడు. అంటే ఎవరైతే కూడబెట్టిన ధనాన్ని పెట్టుబడి రూపంలో ఖర్చు చేయరో వారు ఎప్పటికీ పేదవారిగానే ఉంటారంటాడు. ఉదాహరణకు స్టాక్స్, బాండ్లు, రియల్ ఎస్టేట్ మొదలైన వాటిలో పెట్టుబడి పెట్టి మళ్లీ దాని ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించగలవాడే ఎప్పటికైనా ధనవంతుడు కాగలడని రచయిత చెప్తాడు. ఇలా తన దగ్గరున్న డబ్బును బాధ్యతలు తీర్చుకోవడానికి కాకుండా సరికొత్త పెట్టుబడుల కోసం దారులు వెతికే వాడే తెలివైన వ్యక్తులని పేర్కొంటాడు. కేవలం ఈ పుస్తకాన్ని చదివి దగ్గరుంచుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. దాని గురించిన పరిశోధన చేయాలి. సంక్షిప్తంగా చెప్పాలంటే మీరు ఒక స్టాక్ మీద పెట్టుబడి పెట్టాలనుకుంటే దానిని మీ కంపెనీగా భావించాలి అంటే మీరు ఆ కంపెనీలో పెట్టుబడి పెడితే, మనకు ఎలాంటి వృద్ధి వస్తుంది, కంపెనీ డెవలప్మెంట్ ఎలా ఉండబోతుంది, భవిష్యత్తులో ఆ కంపెనీ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటోంది అనే విషయాలపై రీసర్చ్ చేయాలి. ఈ పరిశోధన చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## దానిమ్మతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!

### కానీ వీళ్లు పొరపాటున కూడా తినకూడదు ఎందుకంటే..?



దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ కొంతమందికి ఇది హాని చేస్తుంది. దానిమ్మ పండు ఎవరు తినకూడదో ఇప్పుడు చూద్దాం. దానిమ్మలో విటమిన్ , మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి.దానిమ్మతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..! కానీ వీళ్లు పొరపాటున కూడా తినకూడదు ఎందుకంటే..? దానిమ్మ రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఎముకల ఆరోగ్యం, రక్త ప్రసరణకు సహాయపడుతుంది. కానీ దానిమ్మ కొంతమందికి దుష్ప్రభావాలను కలిగిస్తుంది. దానిమ్మ తింటే ఎవరికి నష్టం జరుగుతుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. మీకు అలెర్జీ సమస్యలు ఉంటే దానిమ్మపండు తినకూడదు. దానిమ్మ తినడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. చర్మ సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండు తిన్న తర్వాత చర్మంపై దద్దుర్లు, అలెర్జీ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మను తినకూడదు. దానిమ్మ చల్లదనాన్ని ఇస్తుంది. అదే విధంగా రక్త ప్రసరణను నెమ్మదిస్తుంది. తక్కువ రక్తపోటు కోసం మందులు తీసుకునే వ్యక్తులు దానిమ్మ తినడం వల్ల హాని కలుగుతుంది. ఎందుకంటే అందులోని పదార్థాలు ఔషధంతో ప్రతిస్పందిస్తాయి.అధిక రక్తపోటుధిక రక్తపోటు ఉన్నవారు దానిమ్మ పండు తింటే రక్తపోటు పెరుగుతుంది .కిడ్నీ సమస్యలుకిడ్నీ సమస్యలతో బాధపడే వారు దానిమ్మ పండును తీసుకుంటే మరింత తీవ్రమవుతుంది. థైరాయి డ్జిథైరాయిడ్ సమస్యలు ఉన్నవారు దానిమ్మపండు తింటే హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది.మధుమేహంమధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దానిమ్మ తినకూడదు. ముఖ్యంగా



షుగర్ ఎక్కువగా ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. దానిమ్మలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచే అవకాశం ఉంది.అజీర్తి అజీర్ణ సమస్యలతో బాధపడేవారు దానిమ్మ పండ్లను తింటే కడుపు ఉబ్బరంతో అసౌకర్యం కలుగుతుంది. దానిమ్మపండులో ఉండే శీతలీకరణ స్వభావం వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు.



## కివి పండ్లతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!

### ఈ పండ్లలో ఎన్ని పోషకాలు ఉన్నాయో తెలుసా..?

కివి పండ్లు ప్రపంచవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందిన పోషకాలు అధికంగా ఉండే పండు. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కివి పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కివి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుంది. కివీ పండ్లు జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, కంటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఆ ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది. ఇది సిఫార్సు చేయబడిన రోజువారీ విటమిన్ సి లో 230 శాతం కలిగి ఉంది. ఈ పండు ప్రతి కొరుకులో రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలతో నిండి ఉంటుంది. కివీలో రక్తపోటును తగ్గించే లక్షణాలను కలిగి ఉంది. ఆరోగ్యకరమైన రక్తపోటును నిర్వహించడానికి సహాయపడటం ద్వారా విటమిన్ సి ని అందించడం ద్వారా కివీఫ్రూట్ స్ట్రోక్, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కివీలో అధిక మొత్తంలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఫైబర్ మలబద్ధకం, అనేక రకాల జీర్ణశయాంతర సమస్యలు, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆస్తమాకు కివి కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొంతమంది ఆస్తమా రోగులలో శ్వాస సంబంధిత లక్షణాలను తగ్గించడంతో సంబంధం కలిగి ఉంది. ఇది ముఖ్యంగా పిల్లలకు వరం.. వారు కివి వినియోగం ద్వారా ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నట్లు కనిపిస్తారు.కంటి ఆరోగ్యం ఇతర ఆరోగ్యకరమైన విటమిన్, కెరోటినాయిడ్స్ కంటి వ్యాధిని నివారించడానికి మొత్తం కంటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడతాయి.

## ఉదయాన్నే ఈ ఆకులను నమిలితే ఎన్ని ప్రయోజనాలు తెలుసా..?

తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. కాలనుగుణంగా వ్యాధులను నయం చేయడానికి తులసిని మించింది.. తులసి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఉదయాన్నే తులసి ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం.తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఈ ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. కాలనుగుణంగా వ్యాధులను నయం చేయడానికి తులసిని మించింది ఏదీ లేదని నిపుణులు చెబుతుంటారు.వర్షాకాలంలో తులసి ఆకులను నమలడం వల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల అందులోని పోషకాల వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.తులసి ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది.తులసిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.ఈ ఆకులు రక్తపోటును తగ్గిస్తాయి. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసి ఆకులను తినడం వల్ల మనసులో ఒత్తిడి తగ్గుతుంది. అలాగే ఆందోళన తగ్గుతుంది.ఈ తులసి ఆకులు దంతాలు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. తులసి ఆకుల రసం లేదా కషాయంతో పుక్కిలిస్తే నోటి దుర్వాసన తగ్గుతుంది.



## ఎస్సీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి నిధుల కొరకు ఎమ్మెల్యే కి వినతి



చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేయుటకు,మిగిలి ఉన్న పనులకు నిధులు మంజూరి చేయడం గురించి చొప్పదండి శాసన సభ్యులు డా.మేడిపల్లి సత్యం కి వినతి పత్రం అందచేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు కడారి గంగరాజు, మండల ప్రధాన కార్యదర్శి కళ్ళేపల్లి అరవింద్ , మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్ , పట్టణ కోశాధికారి కొత్తూరి దినేష్ ,తోడేటి రత్నం ,కళ్లేపెల్లి కనకయ్య ,కనకం శ్రీనివాస్ , కొత్తూరి ప్రేమ్ కుమర్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లి మండలం హార్జ్య తండాలో ఘనంగా గిరిజన లంబాడిల తీజ్ పండుగ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /11 ఆగస్టు /అక్షరం న్యూస్: సీతారాంపురం,హార్జ్య తండాలో ఘనంగాతీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోధుమలను నానబెట్టి తొమ్మిది రోజులు బుట్టలో సహజ సిద్ధ స్వచ్ఛమైన పశువుల ఎరువుతో నింపిన బుట్టల లో గోధుమ నారును వేసి పవిత్రంగా వాగు నీళ్లను తీసుకువచ్చి ప్రతి రోజు రెండు పూటలా పెళ్ళికాని అమ్మాయిలు నీళ్లను పోసి తొమ్మిది రోజులపాటు లంబాడీల సంప్రదాయ బద్ధంగా పూజలు లయ బద్ధంగానృత్యం చేస్తూ ఎంతో ప్రేమతో ప్రకృతిని ఆరాధిస్తూ తీసివేడుకలను నిర్వహిస్తారు 9వ రోజు అనగా ఈరోజు తీసిన పందిరి పైనుంచి దింపి సేవాలాల్ మహారాజ్ కి మేరమ యాడిలకు కిప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మాయిలు వారి అన్నదమ్ములు పెద్దల తలపాగలలో తీజ్ ను ఉంచారు అనంతరం జీజ్ బుట్టలు తెచ్చిన సోదరీల కాళ్ళను కడిగి సోదరుడు ఆశీర్వాదం తీసుకుంటారు అనంతరం డబ్బు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా లంబాడీల సంప్రదాయ నృత్యాలు చేసుకుంటూ దగ్గరలోని వాగులో నిమర్జనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ ఈ ఎన్ టి . బి స్.రావు గారు,న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ గారు, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ మోహన్ నాయక్, గూగులోతు మోతిలాల్ నాయక్ , రాములు,మాజీ సర్పంచ్ వవిజయ్ నాయక్,బిబు బాయి శుషాలీ,జమున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రూ. 22 లక్షల గంజాయి పట్టివేత..

- ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయి స్వాధీనం.
- కారుతో పాటు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి అరెస్టు..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 ఆగస్టు /అక్షరం న్యూస్ : ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయిని తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.22 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.

హైదరాబాద్‌కు చెందిన ఒక అద్దెకారును కిరాయికి తీసుకొని కారులో ఒరిస్సా ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి కారులో 43 కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం కు పట్టుబ డ్డాడు.సురేందర్ సింగ్ (23) రాజ్‌కోట్, రాజస్థాని స్వంత స్వగ్రామం. కాని చాల కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది.భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధ%-%ర్‌రావు, హెడ్‌కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్, జి . బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరిష్, వీరబాబు, ఉపేంద%-%ర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు.

తెలంగాణకు చెందిన కారులో గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /11 ఆగస్టు/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రగతి మైదానంలో ప్రధాన వేదిక, సీటింగ్, అతిథుల వసతులు సక్రమంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేడుక ప్రాంగణంలో 108 అంబులెన్స్, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచి, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని, అలాగే వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, అటవీ, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికార అతిథులకు ఆహ్వానాలు పంపించడంతో పాటు, జాతీయ పతాకం గౌరవానికి భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ద్వారా దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావన పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల పేర్లను నిర్ణీత గడువు లోపు సమర్పించాలన్నారు.అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా సాగేందుకు కృషి చేయాలని, జిల్లా ప్రజల్లో జాతీయ భావన పెంపొందేలా వేడుకలు నిర్వహించాలన్నది కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ కి రాజకీయ పార్టీలు సహకరించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




బజాజ్ కొత్తగూడెం జిల్లా/ 11 ఆగస్టు /అక్షరం న్యూస్ : స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి వీణగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా సవరణలు, క్లైములు, అభ్యంతరాల పరిష్కారం మరియు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆ మేరకు ప్రతినెలా గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాన్ని ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని అన్నారు. ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను తప్పనిసరిగా నియమించాలని, రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలు లో మౌలిక సదుపాయాలు కల్పన, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వాటిపై లిఖితపూర్వకంగా తెలియజేయాలని తద్వారా వాటిని పరిష్కరిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందవచ్చని, ఇందుకోసం ఇందుకోసం వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆ దిశగా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఎలక్షన్ సెల్ సూపర్డెంట్లు , ముజాహిద్,రంగ ప్రసాద్ ,భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ నోముల రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అన్నవరపు సత్యనారాయణ, కమ్యూనిస్టు పార్టీ ఇండియా శ్రీనివాస్, ఆమ్ ఆఫ్ ది పార్టీ రాంబాబు, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.




## సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

- ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి
- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 ఆగస్టు/ అక్షరం న్యూస్ : వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. ఆగస్టు 15,16 మరియు 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు.ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు.ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా తెలిపారు.ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్ , నవభారత్, ఐ టి సి,బి టి పి ఎస్ మరియు ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో,గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు.అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి





**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 ఆగస్టు/ అక్షరం న్యూస్: ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.గ్రీవెన్స్ లో ఫిర్యాదులు.జూలూరుపాడు మండలం మాచినేని పేటలో నివాసముంటున్న మూడ్ లచ్చు మరియు అతని భార్య వికలాంగులైన తమకు జీవనాధారం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, డిగ్రీ పూర్తి చేసిన తనకు జీవన ఉపాధి కొరకు ఏదైనా ఉద్యోగం కల్పించాలి అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు.చుంచుపల్లి లో నివాసముంటున్న కాకాటి అనూష లైసెన్సు ల్యాండ్ సర్వేయర్ గా శిక్షణ పూర్తి చేసుకుని ఉన్నానని, చుంచుపల్లి మండలానికి చెందిన తనను అప్రెంటిటీ నిమిత్తం తాళ్లపల్లి మండలానికి కేటాయించారని, ఏడాది వయసున్న పాపతో ఆళ్లపల్లి వెళ్లి రావటానికి ఇబ్బందులకు గురి అవుతున్నానని కావున తనని చుంచుపల్లి మండలానికి దగ్గరగా కేటాయించాలని పరిశీలించి తగు చర్యలు నిమిత్తం భూమి కొలతల శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఒట్టు రామవరం గ్రామంలో నివాసముంటున్న కొంతమంది ప్రజలు అంగన్వాడి స్కూల్ కాలనీ నందు మంచినీటి బోరు చెడిపోవడం మరియు మిషన్ భగీరథ నీళ్లు సరిగా రాకపోవడం వలన కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నామని త్రాగునీటి కోసం 1/2 కిలోమీటర్ దూరం వెళ్లి తీసుకొస్తున్నామని కావున తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించి త్రాగునీరుగా అందించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం మిషన్ భగీరథ ఈ ఈ కి ఎండార్స్ చేశారు.మణుగూరు భగత్ సింగ్ నగర్ లో నివాసం కొండేటి రమాదేవి రైల్వే భూ సేకరణలో భాగంగా తమ ఇల్లు కోల్పోయామని, నిరుపేదలైన తాము అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, రైల్వే ప్యాకేజీలో తమకు ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మణుగూరు తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.పినపాక మండలం ఎల్చ్ రెడ్డిపల్లి కి గ్రామంలో నివాసముతున్న పాయం కృష్ణ వికలాంగుడు అయిన తనకు నడవడానికి మరియు వ్యాపారం చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నానని, తన కు మూడు చక్రాల వాహనం మంజూరు కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నానని, కావున తనకు వాహనం మంజూరు చెయ్యగలరు అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మహిళా శిశు మరియు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చొప్పదండి పీఏసీఎస్ సోలార్ పవర్ ప్లాంట్ కి ఎమ్మెల్యే శంకుస్థాపన

**శంకుస్థాపన చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పాక్స్) ఆధ్వర్యంలో చేపడుతున్న 1 మెగా వాట్ సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమిపూజ చేశారు. పిఎం కుసుమ్ పథకంలో భాగంగా మంజూరు చేస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. చొప్పదండి సహకార సంఘం అభివృద్ధిలో దేశంలోనే అత్యున్నత స్థాయికి చేరుకుందని, సోలార్ పవర్ ప్లాంట్లతో సహకార సంఘాలు ఆర్థికంగా పటిష్టం కావడంతో పాటు రానున్న రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేయడానికి అవకాశం ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం, ప్యాక్స్ డైరెక్టర్లు మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## మాస్ జాతర టీజర్ విడుదల




కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. ఈ మాస్ మహారాజ్ పంచ్‌లు వేస్తోన్న టీజర్‌ను చూసిన వారు బాగుందని అంటున్నారు.

## బ్రహ్మానందంతో రామ్ చరణ్ దంపతులు

లెజెండ్ కమెడియన్ బ్రహ్మానందంకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సడన్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఆదివారం రామ్ చరణ్ తన సతీమణి ఉపాసనతో కలిసి బ్రహ్మానందం ఇంటిని సందర్శించి వారి కుటంబ సభ్యులతో కాసేపు కాలక్షేపం చేశారు. అయితే బ్రహ్మానందం చిన్న కుమారుడు సిద్ధార్థ్‌కు ఇటీవలే బిడ్డ జన్మించడంతో హాస్య బ్రహ్మ మరోమారు తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్ దంపతులు ఆదివారం మధ్యాహ్నం బ్రహ్మానందం ఇంటికి లంచ్‌కి వెళ్లి వారి ఫ్యామిలీతో సరదాగా గడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. బ్రహ్మానందం కుటంబానికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు %-% కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



విద్యార్థుల విద్యా ప్రగతికి శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా, సోమవారం పాల్వంచ బొల్లారిగూడెం మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమునకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువులో పూర్తి స్థాయి దృష్టి పెట్టగలరని, అందుకే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాధాన్యత వహిస్తోందని తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉండటం వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి తగ్గడం, అలసట, కడుపు నొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఇవి వారి శారీరక ఎదుగుదల, చదువులో ఏకాగ్రత, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు.ఈ సమస్యలను నివారించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను పూర్తిగా నిర్మూలించడంలో, రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,36,136 మంది పిల్లలు మరియు యువతకు ఈ మాత్రలు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, వసతి గృహం, అంగన్వాడీ కేంద్రం, కళాశాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకపోవడంతో పాటు, ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు ఇవ్వాలని, 1%-%2 సంవత్సరాల వయసు పిల్లలకు సగం మాత్ర, 2%-%19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర నమిలి మింగేలా చేయాలని సూచించారు.ఆగస్టు 18 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి మాత్రలు అందించడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణమని, వాటి నివారణ ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా, చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సినిమా వేరు..వ్యక్తిగత జీవితం వేరు: రష్మిక



సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుందీ భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చింది.

# ప్రియదర్శిని నయీమ్ పాషా కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు..ప్రధానం చేసిన ఐ ఏ ఎఫ్,జి ఏ ఏ ఎఫ్ ఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 ఆగస్టు/ అక్షరం న్యూస్: కొత్తగూడెం లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్కె నయీమ్ పాషా కు అమెరికా అప్రూవ్ చేసిన రెండు ప్రతిష్టాత్మక ఫోరమ్ లు ఐ ఏ ఎఫ్,(ఇంటర్నేషనల్ అక్రీడెషన్ ఫోరమ్) జి ఏ ఏ ఎఫ్ ఎస్(గ్లోబల్ అక్రీడెషన్ అసెస్మెంట్ ఫోరమ్ సిరీస్ ) సంస్థ లు ఈ అవార్డు 2025 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎంపిక చేశాయి. ఈ అవార్డు ను సోమవారం రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి చేతుల మీదుగా అందుకున్నారు. ఖురేషి కార్యాలయం లో ప్రిన్సిపాల్ డాక్టర్ నయీమ్ పాషా కు శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ ఫైజుద్దీన్, జమీల్ అహ్మద్,ఏ ఐ టీ యు సి నాయకులు బాబు జానీ ఖాన్,తాజుద్దీన్ , జునైద్ ఆలం జర్నలిస్ట్ వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా కప్‌కు కీలక ప్లేయర్లు దూరం



క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో ఎవరు ఉంటారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఒకపక్క టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఇప్పుడు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ గురించి ఒక కీలకమైన అప్‌డేట్ వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఆసియా కప్ జట్టు ఎంపికకు ముందు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనాల్సి ఉంది. ఒకవేళ అతను ఫిట్‌గా లేకపోతే, టీమిండియాకు అది పెద్ద ఎదురుదెబ్బే. భారత వైట్‌బాల్ క్రికెట్ జట్టుకు హార్దిక్ పాండ్యా ఒక స్ట్రాంగ్ ఆల్ రౌండర్. అతను 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతని ఫిట్‌నెస్ ఇప్పుడు ఆసియా కప్ 2025కు ముందు ప్రశ్నార్థకంగా మారింది. జూలై మధ్య నుంచి ముంబైలో హార్దిక్ కఠినంగా ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకోవాలంటే తప్పనిసరిగా ఫిట్‌నెస్ టెస్ట్ పాస్ అవ్వాలి. హార్దిక్ పాండ్యా కంటే ముందు, మరో స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ జూలై 28–29 మధ్య ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొన్నాడు. అతను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటన వచ్చింది. దీంతో ఆసియా కప్ జట్టులో అతని స్థానం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచింది. అలాగే, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చాడు. 2023 డిసెంబర్ తర్వాత అయ్యర్ భారత్ తరపున ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో అతను అత్యధికంగా 243 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా హెర్నియా సర్జరీ తర్వాత కోలుకుంటున్నారు. ఆసియా కప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, అతను సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఆసియా కప్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు సూచనలు ఇచ్చారు. నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్‌కు నేషనల్ క్రికెట్ అకాడమీలో మరో వారం పాటు ప్రాక్టీస్ చేయాల్సి ఉంది. అక్కడ ఫిజియో, మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తాయి.

## డబుల్ చిన్ తగ్గేదెలా



డబుల్ చిన్ అనేది ముఖం కింద మెడ భాగంలో ఏర్పడుతూ ఉంటుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. చర్మం కింద కొవ్వులు పేరుకోవడం, ఊబకాయం, వయసు పెరగడం, జన్యుపరమైన కారణాల వల్ల ఈ సమస్య వస్తూ ఉంటుంది. చిన్న చిట్కాలతో డబుల్ చిన్‌ను మాయం చేయవచ్చంటున్నారు నిపుణులు...

డబుల్ చిన్ ఉన్నవారు ఆహారాన్ని బాగా నమిలి తినాలి. దీనివల్ల ముఖంలోని కండరాలకు వ్యాయామం చేసినట్లవుతుంది. చర్మం కింద పేరుకున్న అదనపు కొవ్వులు కరిగిపోతాయి. క్రమంగా ముఖాకృతి మామూలుగా మారుతుంది. తరచూ చూయింగ్ గమ్ నమలడం వల్ల కూడా ప్రయోజనం లభిస్తుంది.

ఒక గిన్నెలో గుడ్డు తెల్ల సొన, ఒక చెంచా పాలు, ఒక చెంచా నిమ్మరసం, కొద్దిగా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని డబుల్ చిన్ మీద రాసి ఆరనివ్వాలి. అరగంట తరవాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తూ ఉంటే డబుల్ చిన్ తగ్గుతుంది.

మెడను గుండ్రంగా తిప్పడం, పైకి కిందికి కదిలించడం లాంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది.

రోజూ కాఫీ, టీలకు బదులు తేనె కలిపిన గ్రీన్ టీ తాగడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల శరీరంలో జీవక్రియలు వేగవంతమవుతాయి. చెడు కొవ్వులు కరిగి సమస్య తీరుతుంది.

అధిక క్యాలరీలు ఉన్న ఆహారాన్ని తినకూడదు. ఇ విటమిన్ అధికంగా లభించే ఆకు కూరలు, పాల ఉత్పత్తులు, పప్పు దినుసులు, స్వీట్ కార్న్, సోయా బీన్స్, యాపిల్, బ్రౌన్ రైస్ తరచూ తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

# 14 న జిఎం ఆఫీస్ ధర్నా లో పాల్గొనవలసిందిగా కోరిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్!

**ఏరియా వర్క్ షాప్ నందు జరిగిన గేట్ మీటింగ్ లో సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారా న్నికై మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్ల లోని ఉద్యోగులందరూ 14 న జిఎం ఆఫీస్ ధర్నా లో పాల్గొనవలసిందిగా కోరిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్!**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 ఆగస్ట్/ అక్షరం న్యూస్: ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం,ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ ఎండి సత్తార్ పాష ఆధ్వర్యంలో వర్క్ షాప్ నందు ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలోనీ ఉద్యోగులం దరూ జి.ఎం ఆఫీస్ నందు జరిగే ధర్నా కార్య క్రమంలో పాల్గొనవలసిందిగా ఉద్యోగులను కోరడమైనది,ముఖ్యంగా కార్మిక లోకానికి గత నెలలో జరిగిన బోర్డు వల్ల ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తు న్నది అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరుతున్నాం,అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ మరియు ఈపి ఆప రేటర్లకు సర్ఫేస్లో సూట బుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం, ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, అధికారుల లాగా పేర్క్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలనికోరుతున్నాం,

సింగరేణిలో రానున్న రోజులలో భూగర్భగ నులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, ఏరియాలో ఉన్న చాలా క్వార్టర్స్ శిథిలావస్థ లో ఉన్నాయి, వాటి స్థానంలో కొత్త క్వార్టర్స్ లలో అన్ని సదుపాయాలు కల్పించాలి,మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమో షన్ పాలసీని తీసుకురావాలని కోరుతున్నా ము, ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చలని మైన్ యాక్సిడెంట్ అయినప్పుడు యాక్సిడెంట్కు గురైన కార్మికుడికి వెంటనే కార్పొరేటర్ హాస్పిటల్ కి పంపించే విధంగా చూడాలి, 35% లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరుతున్నాం,ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాం, వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరడమైనది, విజిలెన్స్ విభాగంలో చాలా కేసులు ఉన్నందున కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందున లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృశ్య అన్ని గనులు మరియు విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్ మరియు రెస్టు రూమ్లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరడమైనది, ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఆర్.సి హెచ్.పి, ఫిట్ కార్యదర్శి డి.శంకర్ బాబు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి, సలిగంటి తిరుపతి, అసిస్టెంట్ సెక్రటరీ, జయరాజ్, చందులాల్, కిరణ్ కుమార్, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ, కట్ట.నరసింహ, బింగి గోపాల్, రవికుమార్, కె.వి రావు, చిప్ప నరేష్, రాజయ్య, శ్రీకాంత్ శర్మ, అలీ బేగ్, బాబుదిన్, రాంధాని, ప్రభాకర్, మహమ్మద్ గౌస్, జడల చంద్రశేఖర్, చిరంజీవి,జి.వి.ఎల్ శ్రీనివాస్,టిఆర్ఎస్ రాజు,నరేష్ ,సమ్మయ్య, వీర.రామకృష్ణ, ఎస్కేరియాజ్, కొప్పుల కుమార్, దుర్గ ప్రసాద్, వెంకటేశ్వర్లు, సలగంటి శ్రీనివాస్, వేణుగోపాల్,సారా సమ్మయ్య, బండి సంపత్, రాజారామ్, హరీష్, మోహన్ లాల్, శివరాం, వాసంతిక, ఉమ స్పందన, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితది సింగరేణి కార్మికులను మోసం చేసిన 10 ఏళ్ల బహిరంగ చరిత్ర

**ఇప్పుడు కళ్ళలో మట్టికొట్టే కల్లబొల్లి మాటలు!**

**సెంట్రల్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ త్యాగరాజన్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 11 ఆగస్ట్/ అక్షరం న్యూస్: పది సంవత్సరాలు అధికారంలో ఉండి, సింగరేణి గుర్తింపు సంఘం గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరించిన కవిత, సింగరేణిని దోచి, నాశనం చేసి, ఇప్పుడు ఇంట్లో పంచాయతీ పెట్టుకుని హెచ్ఎంఎస్ తో పొత్తు అంటూ ప్రెస్ మీట్ పెట్టి కల్లబొల్లి మాటలు చెబితే, కార్మికులు నమ్మే పరిస్థితి లేదు.

కవిత, మీ మాటలు మీకే సరిపోవు: సంవత్సరానికి 5 కొత్త బొగ్గు గనులు ఓపెన్ చేస్తామన్న మీరు, 10 ఏళ్లలో ఒక్క కొత్త గని కూడా ఎందుకు తెరవలేదు?ఇంటి కల, పర్క్స్, ఇన్కమ్ టాక్స్ రద్దు: గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఈ హామీలు ఎందుకు నెరవేర్చలేదు? ఇప్పుడు ఎందుకు గొంతెత్తుతున్నారు?రాజకీయ జోక్యం: గత 10 ఏళ్లలో సింగరేణి నిధుల నుండి కార్మికుల 30 వేల కోట్లు దుర్వినియోగం చేసి, ఎమ్మెల్యే, మంత్రులకు 2 కోట్ల చొప్పున పంచింది టీబీజీకేఎస్, టిఆర్ఎస్ కాదా?

ఎన్నికల్లో కార్మికుల తీర్పు: ఈ అవినీతి ఫలితమే, కోల్ బెల్ట్‌లో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు లను చిత్తుగా ఓడించారు. గుర్తులేదా?గుర్తింపు సంఘం పరాభవం: 10 ఏళ్లు గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ , చివరి ఎన్నికల్లో పోటీ కూడా చేయలేని స్థితికి చేరింది అంటే అవినీతి ఎంత దారుణమో కార్మికులకు బాగా తెలుసు. 12/3 సెటిల్మెంట్: 10 ఏళ్లలో మీ ప్రభుత్వం ఏమి చేసింది? 22 వేల కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని మీరు చెబుతారు, కానీ అసెంబ్లీలో “ఒక్క కాంట్రాక్ట్ కార్మికుడు కూడా లేడు” అని కెసిఆర్ చెప్పిన మాట మర్చిపోయారా?కాంగ్రెస్ ఘనత: దేశంలో ఎక్కడా లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు ?5,000 బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. హెచ్ఎంఎస్ అవమానం: మొన్నటికి దాకా కేసీఆర్, కవితపై తీవ్రంగా విమర్శలు చేసిన హెచ్ఎంఎస్ నేత కామ్రేడ్ రియాజ్ గారు, ఇప్పుడు కవిత కాళ్ల దగ్గర హెచ్ఎంఎస్ ను తాకట్టు పెట్టడం కార్మికుల గౌరవానికి అవమానం. ఎస్ టి పి పి పై అర్హత: కవితకు ఎస్ టి పి గురించి మాట్లాడే హక్కే లేదు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప సీఎం భట్టి విక్రమార్క నాయకత్వం, కార్మికుల కృషి వల్లే సింగరేణి ఎన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో ఉత్పత్తి, లాభాలు సాధించింది. లాభాల వాటా: పర్మినెంట్ కార్మికులకు మాత్రమే కాదు, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. భీమా రక్షణ: రూపాయి ఖర్చు లేకుండా పర్మినెంట్ కార్మికులకు ?1 కోటి ప్రమాద భీమా, కాంట్రాక్ట్ కార్మికులకు ?40 లక్షల ప్రమాద భీమా %-% ఇది కాంగ్రెస్ ఇచ్చిన గౌరవం. వయో పరిమితి పెంపు: 35%-%40 ఏళ్ల వయో పరిమితి పెంపు కోసం 10 ఏళ్లు బిఆర్ఎస్ మోసం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో 2 నెలల్లోనే పెంచింది. ఈ కార్యక్రమం లో రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కార్పొరేట్ వైస్ ప్రసిడెంట్ పితాంబర్ రావు, కేజీమ్ ఎర్య వైస్ ప్రసిడెంట్ రజాక్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ లలిత లక్ష్మి మరియు నాయకులు మల్లారపు కొమరయ్య,పోషం శ్రీనివాస్,అశోక్, సైమన్, రాజశేఖర్,శ్రీనివాస్, శంకర్, వెంకటేశ్వర్లు, పవన్,రాయమల్లు తడిరులు పాల్గొన్నారు.

# సత్య దేవ్ నటించిన ‘అరేబియా కడలి’ సిరీస్ అలరించిందా..

నటీనటులు: సత్యదేవ్ , ఆనంది నాజర్, రవివర్మ, పూనమ్ బజ్వా, అమిత్ తివారీ, దలీప్ తాహిల్, రఘు బాబు, అలోక్ జైన్, ప్రత్యూష, హర్ష రోషన్, వంశి కృష్ణ, కోట జయరాం తదితరులు

సాంకేతిక నిపుణులు:

రచన: క్రిష్, చింతకింది శ్రీనివాసరావు, సినిమాటోగ్రాఫర్: సమీర్ రెడ్డి, సంగీతం: నాగవెల్లి విద్యాసాగర్, ఎడిటర్: చాణక్య రెడ్డి తూరుపు, నిర్మాతలు: వై రాజీవ్ రెడ్డి, జె.సాయిబాబు, క్రియేటర్: క్రిష్ జాగర్లమూడి

దర్శకత్వం: వీవీ సూర్య కుమార్

సత్యదేవ్ విలక్షణ నటుడు. అతను ఎంచుకునే కథలు, పాత్రలు విభిన్నంగా ఉంటాయి. హీరోగానే కాకుండా, సపోర్టింగ్ రోల్స్, విలన్ ఇలా పాత్ర ఏదైనా వంద శాతం ఎఫర్ట్ పెడతారు. తాజాగా ఆయన ‘అరేబియా కడలి’ అనే వెబ్ సిరీస్‌లో నటించారు. క్రిష్ సూపర్‌విజన్‌లో వీవీ సూర్య కుమార్ దర్శకత్వం వహించారు. ఎనిమిది ఎపిసోడ్స్‌గా రూపొందిన ఈ సిరీస్ శుక్రవారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. మత్స్యకారులు జీవన విధానం, కష్టాల నేపథ్యంలో రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకులను మెప్పించిందా లేదా అన్నది చూద్దాం.

కథ: ఆంధ్రప్రదేశ్‌లోని చేపల వాడకు చెందిన నురగల బదిరి (సత్యదేవ్) మత్స్యకార కుటుంబానికి చెందిన వాడు. కుల వృత్తి అయిన చేపలు వేటకు వెళ్తుంటాడు. అలాగే పక్క గ్రామం మత్స్యవాడకు చెందిన గంగతో (ఆనంది) ప్రేమలో పడతాడు. కడలి ఒడ్డున వారి జీవితాలు సాగాలంటే ఇతర ప్రాంతాలకు చేపల వేటకు వెళ్లాల్సిందే! అలా గుజరాత్‌కు వెళ్లిన బదిరి బృందం సముద్రంలో ఎదురైన పరిస్థితుల దృష్ట్యా నిబంధనలను ఉల్లంఘించి పాకిస్థాన్ బోర్డర్‌లోకి వెళ్లి అక్కడ పోలీసులకు దొరికిపోతారు. తనకు సంబంధించిన వారంతా పాకిస్తాన్‌లో చిక్కుకుపోయారని తెలుసుకున్న గంగ ప్రియుడితోపాటు ఆ ఇరు గ్రామాల వారిని విడిపించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంది. అసలు విశాఖ తీరాన్ని వదిలి ఆ జనాలు గుజరాత్ వెళ్లి చేపల వేటకు ఎందుకు వెళ్లారు? పాకిస్థాన్‌లో చిక్కుకున్న తర్వాత ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు? వారు తిరిగి వెనక్కి ఎలా వచ్చారు? బదిరి, గంగ ప్రేమకథ సుఖాంతం అయిందా? అన్నది కథ.

**విశ్లేషణ:**

శ్రీకాకుళానికి చెందిన మత్స్యకారులు బోర్డర్ దాటి పాకిస్థాన్‌లోకి వెళ్లడం నేపథ్యంలో ఇటీవల ‘తండేల్’ చిత్రం వచ్చింది. ‘అరేబియా కడలి’ కూడా ఆ తరహా కథే. అయితే అది ఫీచర్ సినిమా కావడంతో నిడివికి తగ్గట్టు చూపించారు. ఇక్కడ ఓటీటీ సిరీస్ కావడంతో కథను విపులంగా చెప్పడానికి ఆస్కారం దొరికింది. ఆ సినిమాలో చూపించని భావోద్వేగాలు, డ్రామా, ప్రేమ ఇందులో కాస్త ఎక్కువ మోతాదు చూపించారు. దేశవ్యాప్తంగా మత్స్య కారుల జీవనోపాధి, పొట్ట గడవడానికి వారు పడే కష్టాలు, ఎదురయ్యే అవమానాలు, బడా వ్యాపారస్తుల కింద నలిగిపోవడం ఇవన్నీ హృద్యంగా చూపించారు. క్రిష్ సూపర్‌విజన్‌లో సూర్య కుమార్ ఈ కథను సహజంగా నడిపించారు. మత్స్యకారులను విడిపించే క్రమంలో ఇరుదేశాల అఫీషియల్స్ మధ్య నడిచిన డ్రామా కూడా ఆకట్టుకునేలా ఉంది. దేశం, రాష్ట్రం ఏదైనా కానీ మత్స్యకారుల ఉపాధికి అడ్డుగా మారుతున్న నిబంధనలు, సౌకర్యాలు ఆలోచింపజేస్తాయి. ఓ ఇంటర్వ్యూలో క్రిష్ చెప్పినట్లు సముద్రంలో తిరిగే జలచరాలకు లేని హద్దులు, వాటి మీద బతికే మనుషులకు ఎందుకు నిబంధనలు ఉండాలి అన్న ప్రశ్న మదిలో మెదులుతుంది. ప్రతి సీన్ మనసును కదిలిస్తుంది. కథ, స్క్రీన్ ప్లే, నటీనటుల పెర్ఫార్మన్స్ ప్రతి విషయంలో మేకర్స్ జాగ్రత్త తీసుకున్నారు. సోషల్ మీడియాతో చెడు ఎంత ఉందో మంచి కూడా ఉందని చూపించారు. కడలి మీద బతికేవారి కష్టాలను దేశం మొత్తం తెలిసి ప్రభుత్వమే తిరిగి వచ్చేలా చేయడానికి ఇందులో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించింది. క్లైమాక్స్‌లో కథ టర్న్ అవ్వడానికి సోషల్ మీడియా ద్వారా వైరల్ అయిన ఓ వీడియో అనే చూపించారు. నటీనటుల పనితీరు.. ఈ సిరీస్ తొలి సక్సెస్ ఆర్టిస్టుల ఎంపిక. సత్యదేవ్, ఆనంది నుంచి పాకిస్థాన్ ఆఫీసర్స్ వరకూ అందరూ పాత్రల్లో ఇమిడిపోయారు. బదిరి పాత్రలో సత్యదేవ్ సహజంగా నటించారు అనడం కంటే ఆ పాత్రకు వంద శాతం యాప్ట్ అయ్యారు

## సినీ ప్రేక్షకులక ఇక పండగే

### సందడి చేయనున్న కూలీ, వార్-2




సినీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. మరో మూడు రోజుల్లో రెండు పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఇందులో ఒకటి సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న కూలీ సినిమా కాగా.. మరోకటి హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న వార్ 2. ఈ రెండు సినిమాలు ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. విడుదలకు ఇంకా మూడు రోజులే ఉండడంతో భారీ ఎత్తున్న ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఒకవైపు కూలీ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించనుండటం.. నాగర్జున, ఆమీర్ ఖాన్, ఉపేంద్ర, వంటి అగ్ర తారలు నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే వార్ 2 సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించటం.. ఎన్టీఆర్ కూడా ఈ ఫ్రాంచైజీలో భాగం కావడంతో అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ వీకెండ్ ఈ రెండు చిత్రాలే కాకుండా ఓటీటీలో కూడా పలు సినిమాలు సందడి చేయబోతున్నాయి.

## వందకోట్ల క్లబ్‌లో చేరిన కింగ్‌డమ్




కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని చిత్రబృందం ప్రకటించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమాకు నాగవంశీ నిర్మాతగ వ్యవహారించగా.. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించింది. అయితే జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు- మేకర్స్ ప్రకటించారు. దీంతో గీతా గొవిందం(రూ.130 కోట్లు-) తర్వాత రెండోసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన హీరోగా విజయ్ రికార్డును అందుకున్నాడు.

## సత్యదేవ్ కథానాకుడిగా ఆర్‌బి వర్కింగ్ టైటిల్

కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వెంకటేశ్ మహా. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ఈ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాల అనంతరం వెంకటేశ్ చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నట్లు- సమాచారం. ఈ సినిమా -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని మంగళవారం గంటలకు విడుదల చేయబోతున్నట్లు- చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

## దేశవాళీ క్రికెటర్లకు ఫిట్‌నెస్, ఫామ్ తప్పనిసరి




టీమ్ఇండియా క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. టెస్టులు, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చిన తర్వాత వారిద్దరూ వన్డేల్లో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఇప్పటికే పూర్తిగా నిరాశలో ఉన్న ఫ్యాన్స్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మరో షాక్ ఇచ్చింది. 2027 ప్రపంచకప్ ఆడాలంటే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తప్పకుండా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ షరతు పెట్టినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ఓ జాతీయ మీడియాలో కథనాలను ప్రచురిస్తుంది. వన్డే జట్టులో తామిద్దరూ ఆడాలంటే తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలంటూ సెలక్టర్లు సూచించినట్లు సమాచారం. బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం.. 2025 డిసెంబర్‌లో ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీ (దేశవాళీ వన్డే టోర్నీ)లో కోహ్లీ, రోహిత్ తప్పక పాల్గొనాలి. ఈ టోర్నీలో ఆడకపోతే టీమ్ఇండియాలోకి రావడానికి అవకాశాలు మూసుకుపోయినట్లే అని జాతీయ మీడియా కథనాల్లో వెల్లడిస్తుంది. ఇప్పటికే వీరిద్దరూ టెస్టులు, టీ20లకు దూరమవ్వడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ గణనీయంగా తగ్గనుంది. ఈ క్రమంలో వారిద్దరి ఫిట్‌నెస్, ఫామ్‌ను అంచనా కోసం దేశవాళీ క్రికెట్ తప్పనిసరి అని సెలక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవలే టీమ్ఇండియా మేనేజ్‌మెంట్‌లో ఒకరు మాట్లాడుతూ.. "2027 వరల్డ్ కప్ కోసం మేము రూపొందిస్తున్న ప్రణాళికల్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు" చెప్పినట్టు ఓ ప్రముఖ పత్రిక నివేదించింది. అయితే ఇటీవలే జరిగిన ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పాల్గొనేందుకు సిద్ధమైనా.. వారిద్దరినీ జట్టులో నుంచి తప్పిస్తున్నట్లు సెలక్టర్లు ముందే తెలియజేసిన తరుణంలో వారిద్దరూ టెస్టుల నుంచి తప్పుకున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ విజయవంతం అవ్వడం.. జట్టులో కుర్రాళ్లు నిలకడగా రాణిస్తుండటంతో వన్డే టీమ్‌లోనూ మార్పులకు ఇదే కీలకమైన సమయమని సెలక్టర్లు నమ్ముతున్నట్లు సమాచారం. శుభ్‌మన్ గిల్‌ను భవిష్యత్తులో అన్ని ఫార్మాట్లకు సారథిగా చేయాలనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్.. విరాట్ కోహ్లీకి, రోహిత్ శర్మకి ఇదే చివరిది కానున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారు దేశవాళీ క్రికెట్‌కు తిరిగి రావడం అసాధ్యమని వారు అభిప్రాయపడుతున్నారు.


## కోహ్లీ, రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలుకుతారా?

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా టూర్ తర్వాత రిటైర్ అవుతారా? ప్రస్తుతం భారత క్రికెట్ అభిమానులు నోట వినిపిస్తున్న మాట ఇది. అక్టోబర్ నెలలో ఆస్ట్రేలియాతో జరిగే 3 %వాణ×% మ్యాచ్‌ల సిరీస్ తరువాత కోహ్లీ, రోహిత్ రిటైర్ అవుతారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. దేశ వ్యాప్తంగా ఓ రిపోర్ట్ ప్రకారం కోహ్లీ, రోహిత్ శర్మ ఇదే ఏడాది వన్డేల నుంచి సైతం రిటైర్ కానున్నారు. వన్డే ప్రపంచ కప్ వరకు సైతం వారు కొనసాగరు. ఈ మొత్తం వ్యవహారంపై %దీజజ×% స్పందించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ %వాణ×% రిటైర్మెంట్ ఊహాగానాలు అంతర్జాతీయంగా వైరల్ అవుతున్నాయి. ఇద్దరు సీనియర్ క్రికెటర్లు ఆస్ట్రేలియా పర్యటన తర్వాత వన్డేలకు కూడా గుడ్ బై చెప్పవచ్చునని దైనిక్ జాగరణ్ నివేదికలో పేర్కొంది. ఇక అది మొదలుకుని గడిచిన 24 గంటల్లో ఈ అంశం హాట్ టాపిక్ అయింది. వీరిద్దరూ ఇప్పటికే %ు%20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేల్లో కొనసాగుతున్నారు. కోహ్లీ, రోహిత్ శర్మలు భారత %వాణ×% జట్టు సెలక్షన్‌కు అందుబాటులో ఉండాలనుకుంటే, దేశవాళీ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుందని నివేదిక పేర్కొంది. న్యూస్ ఏజెన్సీ %ూు×% ప్రకారం, %దీజజ×% మేనేజ్‌మెంట్ ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు. ప్రస్తుతం బీసీసీఐ దృష్టి సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ 2025, వచ్చే ఏడాది జరగనున్న %ు%20 ప్రపంచ కప్ నెగ్గడంపై ఉంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ పెద్ద ఆందోళన కలిగించే విషయం కాదు. '%దీజజ×% ఎప్పుడూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోదు. ముఖ్యంగా రిటైర్ అయ్యే ఆటగాళ్ళు చాలా ఫేమస్ అయినప్పుడు, దేశానికి ఎంతో సేవ చేసిన వారు అయినప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. అక్టోబర్ 25న సిడ్నీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు రిటైర్మెంట్ మ్యాచ్ ఆఫర్ ఇచ్చారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. ఆటగాళ్లు రిటైర్మెంట్ కావడం, కొత్త ఆటగాళ్లకు అవకాశాలు రావడం నిరంతరం జరిగే ప్రక్రియ. ఏ ఆటగాడు అయినా దేశానికి విజయాలు అందించాలనే లక్ష్యంతో జట్టులో కొనసాగుతారు.' రోహిత్, కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ వార్తలపై బీసీసీఐ ప్రకారం.. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవాలనుకుంటే, వారు టీ20, టెస్ట్ రిటైర్మెంట్ తీసుకునే ముందు చేసినట్లుగానే %దీజజ×%కి సమాచారం ఇస్తారు. కానీ బోర్డు ప్రస్తుతం వచ్చే ఏడాది జరగనున్న %ు%20 ప్రపంచ కప్, ఈ సెప్టెంబర్‌లో జరనున్న ఆసియా కప్‌లో విజేతగా నిలవడంపై ఫోకస్ చేసింది. బీసీసీఐ ఏ ఆటగాడిని రిటైర్ కావాలని సూచించదు. అది ఆటగాళ్ల వ్యక్తిగత నిర్ణయమే. ప్లేయర్ల ప్రదర్శణ ఆధారంగా ఆటగాళ్లు జట్టులో స్థానం దక్కించుకుంటారు" అని బీసీసీఐ పేర్కొన్నట్లు సమాచారం.

# సుధీర్ బాబు..నిఖిల్ సినిమాలు

### ఇద్దరికీ పరీక్ష పెట్టనున్న జటాధర, స్వయంభు

ఒక్కోసారి కథ కాదు టైటిల్ లోనే పవర్ కనిపిస్తుంది. ఆడియన్స్ ను ముందు థియేటర్ కి రప్పించేవి - టైటిల్సే. అలాంటి ఓ మంచి టైటిలే జటాధర... ఒక పవిత్రమైన శబ్దం. శివుడి రూపం. శాంతంగా కనిపించినా శత్రువుల మీద శివతాండవం చేస్తాడు. ఇప్పుడు అదే ఫార్ములాతో సుధీర్ బాబు మళ్లీ వచ్చాడు! మాస్ హిట్ కోసం ఎదురు చూస్తున్న సుధీర్ బాబుకు ఈ సినిమా మంచి హిట్ అవుతుందని ఫీలవుతున్నారు ఆయన ఫ్యాన్స్. తెలుగు, హిందీ రెండు భాషల్లో రానున్న ఈ సినిమాలో సోనాక్షి సిన్హా హీరోయిన్. భాగీతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సుధీర్ బాబు ఈసారి ఎపిక్ వార్ జటాధర తో ఎలాంటి హైప్ క్రియేట్ చేసుకుంటాడో చూడాలి...ఈసారి హిట్ కొడితే తెలుగులో ఆయన కెరీర్‌లో టర్నింగ్ పాయింటే అవ్వాలని, ఫెయిల్యూర్స్ ని ఎరేజ్ చేసే ఎపిక్ వార్ జటాధర కావాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇక నిఖిల్ కార్తికేయ 2 వంటి భక్తి , మిస్టరీ, యాక్షన్ థ్రిల్లర్ తో పాన్ ఇండియా విజయం అందుకున్నాడు. ఇప్పుడు అదే షేడ్స్ తో 'స్వయంభు' వస్తోంది. స్వయంభు లో మహాభారతం టచ్, హీరో లుక్‌లో వారియర్ వైబ్రేషన్, విజువల్స్‌లో ఓ ఎపిక్ వార్ ఫీల్ కనిపిస్తోంది. మోషన్ పోస్టర్ , ఓపెనింగ్ గ్లింప్స్ గ్రాండియర్ లుక్ లో కనిపిస్తున్నాయి. ఫుల్ క్లాస్ ఎండ్ మాస్ అప్పీల్ తో ఈ సినిమా రాబోతున్నట్టు కనిపిస్తోంది. డైరెక్టర్ భరత్ క్రిష్ణమాచారి విజువల్ స్కేల్ కు ప్రాధాన్యం ఇస్తున్నాడు. బాహుబలి, ట్రిపుల్ లాంటి విజువల్ వండర్స్ కి రూపం ఇచ్చిన సెంథిల్ కుమార్ స్వయంభుకి సినిమాటోగ్రాఫర్ గా చేస్తున్నాడు. నిఖిల్ సరసన సంయుక్త మీనన్ నటిస్తోంది. దాంతో స్వయంభు మీద భారీ ఆశలే పెట్టుకున్నాడు నిఖిల్. ఇద్దరి యంగ్ హీరోలకు ఇప్పుడు హిట్ అనేది చాలా కీలకం.





## బాఘీ-4 టీజర్ విడుదల

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బాఘీ 4'. ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఎ. హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియావాలా కథ, స్క్రీన్‌ప్లేను అందించడంతో పాటు- నిర్మాతగా వ్యవహారించాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'బాఘీ' ఫ్రాంఛైజీలో రాబోతున్న నాలుగో చిత్రమిది. ఇందులో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తుండగా.. సోనమ్ బజ్వా, హర్నాజ్ సంధు ముఖ్య పాత్రల్లో నటించారు.

## క్రికెట్ చరిత్రలో చెక్కుచెదరని 5 రికార్డులు

ప్రతి సంవత్సరం క్రికెట్‌లో కొత్త రికార్డులు నమోదవుతూనే ఉంటాయి, కానీ కొన్ని రికార్డులు బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. అందులో సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డు కూడా ఒకటి. కోహ్లీ సచిన్ శత సెంచరీల రికార్డును ఈజీగా బద్దలుకొడతారని అన్నారు. కానీ అంత తేలికకాదని తేలిపోయింది. సర్ డాన్ బ్రాడ్‌మన్ టెస్ట్ క్రికెట్‌లో అద్భుత బ్యాటింగ్ సగటు కలిగి ఉన్నారు. క్రికెట్ దేవుడిగా పేరుగాంచిన భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో 100 సెంచరీలు సాధించాడు. ఇది దాదాపు ప్రతి క్రికెటర్ కలలుగనే రికార్డు.. కానీ ఈ రికార్డ్ బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. 70, 80 సెంచరీలు చేయడం సాధ్యమే కానీ, వంద శతకాలు అంటే ఆ స్థాయిలో రిటైర్మెంట్ వరకు ఆడక తప్పదు.ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ సర్ డాన్ బ్రాడ్‌మన్ పేరు మీద ఏ బ్యాట్స్‌మన్ కూడా చేరుకోలేని ఒక రికార్డు ఉంది. బ్రాడ్‌మన్ 52 టెస్ట్ మ్యాచ్‌లలో 99.94 సగటుతో 6996 పరుగులు చేశాడు. 60 సగటు కొనసాగించడమే కష్టమవుతోంది. ఇక 70 అనే బ్యాటింగ్ సగటునే ఊహించలేం.ఒకే వన్డే మ్యాచ్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది. రోహిత్ శర్మ 2014లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 264 పరుగులు సాధించాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ చేసిన ఈ రికార్డును కూడా ఎవరైనా బద్దలు కొట్టడం అంత సులభం కాదు. కెరీర్ మొత్తంలో ఓ వన్డేలో ఎవరైనా రోహిత్ చేసిన ఈ స్కోరును దాటినా.. వన్డేల్లో 3 డబుల్ సెంచరీలను చేయడం కూడా దాదాపు అసాధ్యం. ఇంగ్లండ్ ఆఫ్ స్పిన్ బౌలర్ జిమ్ లేకర్ ఒక టెస్ట్ మ్యాచ్ లో ఏకంగా 19 వికెట్లు తీశారు. 1956లో ఒక టెస్ట్‌లో 69 సంవత్సరాల కిందట 19 వికెట్లు తీశాడు. ఈ రికార్డు నేటికీ బద్దలు కాలేదు. ఇది దాదాపు అసాధ్యం అని క్రికెట్ ఫ్యాన్స్ సైతం చెప్పేస్తారు. కానీ ఓ ఇన్నింగ్స్ లో 10 వికెట్లు మాత్రం అనిల్ కుంబ్లే లాంటి బౌలర్ చేసి చూపించాడు. శ్రీలంక గొప్ప బౌలర్ ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మేటి బౌలర్. స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకంగా 1347 వికెట్లు తీశాడు. ఇందులో టెస్టుల్లోనే 800 వికెట్లు, వన్డేల్లో 534 వికెట్లు, టీ20ల్లో 13 వికెట్లు తీశాడు. దిగ్గజ బౌలర్ మురళీధరన్ వికెట్ల రికార్డును బద్దలు కొట్టడం కూడా దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. దాదాపు 15 ఏళ్లకు పైగా క్రికెట్ ఆడితే.. ఏ గాయాలు లేకుండా అన్ని ఫార్మాట్లలో కొనసాగితే మాత్రం ఈ రికార్డుకు సమీపానికి రావచ్చు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609